


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 28 అక్టోబర్ 2025 పేజీలు 10


### డ్రా పద్ధతిద్వారా పారదర్శకంగా

# మద్యం దుకాణాల కేటాయింపు

### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: జిల్లాలో మద్యం దుకాణాల లైసెన్సుల జారీకోసం సోమవారం జూబ్లీహిల్స్ రోడ్ నెం.10లోగల డా. బాబూ జగ్జీవన్‌రామ్ భవన్లో లాటరీ పద్ధతిలో మద్యం షాపుల కేటాయింపునకు డ్రా పద్ధతిలో మద్యం షాపుల కేటాయింపునకు డ్రా పద్ధతిద్వారా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2025-2027 రెండు సంవత్సరాలకుగాను డ్రా పద్ధతిద్వారా హైదరాబాద్,సికింద్రాబాద్ డివిజన్లలో డ్రా పద్ధతిని పారదర్శకంగా నిర్వహించామని ఆమె చెప్పారు. సికింద్రాబాద్ డివిజన్‌లో 322 దరఖాస్తులు అందగా, గెజిట్ సీరియల్ నెంబర్‌ద్వారా 97 మద్యం షాపులను కేటాయించడం జరిగిందన్నారు. హైదరాబాద్ డివిజన్‌లో 3201 దరఖాస్తులు అందగా,82 మద్యం షాపులను అదనపు జిల్లా కలెక్టర్ జి. ముకుందారెడ్డి ఆధ్వర్యంలో డ్రా పద్ధతిద్వారా కేటాయించడం జరిగిందన్నారు. నూతన ఎక్సైజ్ పాలసీ నియమ,నిబంధనలను అనుసరిస్తూ ఏలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 179 మద్యం షాపులకుగాను 6223 దరఖాస్తులు అందగా,ఒక్కో షాపుల వారిగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ,వారి సమక్షంలో జిల్లా కలెక్టర్

మిగతా 2లో

### రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినా.. అభివృద్ధి చేస్తున్నాం,

# సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్నాం

### రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్..గత బీఆర్ఎస్ ప్రభుత్వం తమ కుటుంబ సభ్యుల స్వలాభం కోసం 8 లక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణ ప్రజలను అంధకారంలోకి నెట్టింది. ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దాలన్న సంకల్పముతో నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా డివిజన్ పరిధిలోని కళ్యాణ్‌నగర్, హేమావతినగర్ బస్తీలో కార్పొరేషన్ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డితో కలిసి జూపల్లి కృష్ణారావు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుకు రూపొందించిన కార్య చరణ వివరాలను స్థానిక ప్రజలకు తెలియజేస్తు మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ తీసుకున్న అనాలోచిత నిర్ణయాల కారణంగా నేడు అప్పుల కుప్పగా మారింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీ ఫలాలు ప్రజలకు చేరాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తుందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తు ముందుకు సాగుతున్నాము.

మిగతా 2లో

### నవీన్ యాదవ్

# గెలుపే లక్ష్యంగా పని చేయాలి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా.. బేగంపేటలోని హెూటల్ ద ప్లాజాలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, తదితర శాసన సభ్యుల సమక్షంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావే శంలో శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,



పంజాగుట్ట కార్పొరే టర్, కార్పొరేటర్లు బాబా ఫసియుద్దీన్, సీఎన్ రెడ్డి,అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారు భారీ మెజారిటీతో గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, ఎత్తుగడలు, కార్యాచరణకు సంబంధించి సమావేశంలో చర్చించుకున్నట్టు తెలిపారు. విద్యావంతుడు, యువతలో మంచి పేరు ఉన్న వ్యక్తి, జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో నిలబెట్టే సత్తా ఉన్న నవీన్ యాదవ్ ని గెలుపుంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో ఘనంగా 'ఛత్ పూజ'

### 'ఛత్ పూజ'..ఓ ముఖ్యమైన పర్వదినం

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి బండ చెరువు సమీపంలోని లాల్ వాణినగర్ బతుకమ్మ ఘాట్ వద్ద సోమవారం బీహారీలు "ఛత్ పూజ" కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దీపావళి పండుగ తరువాత ఛత్ పూజ నిర్వహించుకోవడం ఆనవాయి తీగా వస్తుంది. బీహారీలు ఇంటిల్లిపాదితో అత్యధిక సంఖ్యలో హజరై తమ సంప్రదా యం ప్రకారం సూర్యాస్తమయ వేళలో ఈ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి హజరైన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి, భక్తులతో కలిసి పూజా కార్యక్ర మంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఛత్ పూజ హిందూ సాంప్రదా యాలలో

మిగతా 2లో

# డ్రా పద్ధతిద్వారా పారదర్శకంగా మద్యం దుకాణాల కేటాయింపు

**మొదటి పేజీ తరువాయి :**

డ్రా పద్ధతిద్వారా టొకెన్స్ తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశామన్నారు. డ్రా కోసం వినియోగించిన టోకెన్‌లను అందరికి చూపిస్తూ, పారదర్శకంగా డ్రా చేపట్టడం జరిగిందన్నారు. డ్రా ప్రక్రియ ప్రారంభంనుంచి చివరివరకు ఫోటో,వీడియో చిత్రీకరణ చేపట్టడం జరిగిందని, పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో పకడ్బందిగా ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. డ్రాలో వరించి మద్యం షాపులు కేటాయించ బడినవారు నిబంధనలను అనుసరిస్తూ,లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుం చెల్లించేందుకు వీలుగా వేదికవద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ అనిల్‌కుమార్‌రెడ్డి,అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు,సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు డ్రా పద్ధతి ప్రశాంతంగా కొనసాగిందని జిల్లా కలెక్టర్ ఎక్సైజ్ అధికారులు,సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు.

## రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినా.. అభివృద్ధి చేస్తున్నాం, సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్నాం

**మొదటి పేజీ తరువాయి :**

ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నెలకొన్న రోడ్లు, డ్రైనేజి వ్యవస్త, త్రాగు నీరు లాంటి మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి 150 కోట్ల నిధులతో ప్రతీ డివిజన్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలియజేస్తు ప్రభుత్వానికి ఇంకొంత బలం చేకూరాలంటే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్‌లో విజయం సాధించాల్సిన అవసరముందని సూచించారు. హస్తం గుర్తుపై మీ అమూల్యమై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అత్యంత మెజార్టీతో గెలిపించాలని ప్రజలను జూపల్లి కృష్ణారావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో ఘనంగా 'ఛత్ పూజ'

**మొదటి పేజీ తరువాయి :**

ఓ ముఖ్యమైన పర్వదినమన్నారు. ఈ పండుగ సూర్యదేవునికి అర్పణగా జరుపుకునే పవిత్రమైన ఆధ్యాత్మిక వేడుక అని తెలిపారు. సూర్య భగవానునికి నమస్కారం చేయడం ద్వారా వారి కుటుంబంలో సుఖ శాంతులు, ఆరోగ్యం, ఐశ్వర్యం సిద్ధిస్తాయని భక్తుల నమ్మకమన్నారు. ఉత్తర భారత ప్రజ లు సాంస్కృతిక విలువలను కాపాడుతూ ఇలాంటి పండుగలను ఘనంగా నిర్వహించ డం అభినందనీయమని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగ్ రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాంరెడ్డి, జెఏసి వెంకన్న, మేకల రాముయాదవ్, చిన్నా యాదవ్, హేమంత్ పటేల్, బీహార్ సహయో గ్ సమితి సభ్యులు బినయ్ యాదవ్, మనో జ్ యాదవ్, దీపక్ యాదవ్, బావిస్టా, సాగర్, సునీల్ భగ త్, జయంత్ యాదవ్, రాజగో పాల్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే నాయకుడు లంకల దీపక్ రెడ్డి

## భారీ మెజార్టీతో గెలిపించాలి : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేట్ డివిజన్ లోని ఓయూ కాలనీ ప్రాంతంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ నవంబర్ 11న జరగబోయే ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజా శ్రేయస్సు,అభివృద్ధి పారదర్శక పాలన కోసం బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని మద్దతు ఇవ్వాలని,ఆయన విజయం ద్వారానే ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని తప్ప ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ పట్టించుకోలేదని విమర్శించారు. బీజేపీ మాత్రమే ప్రజలతో మమేకమై వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపగల పార్టీ అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అభివృద్ధి దిశగా భారత్‌ను ముందుకు తీసుకువెళు తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వం ప్రజలకు విశ్వాసం కలిగించింది. అదే మార్గంలో మన రాష్ట్రం కూడా అభివృద్ధి చెందాలంటే, ఈ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి శ్రీ లంకల దీపక్ రెడ్డి గారికి ఓటు వేసి ప్రజలు తమ బాధ్యతను నిర్వర్తించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివసింగ్ రాందీన్, సీనియర్ నాయకులు మీన లాల్ సింగ్,వసంత కుమార్ యాదవ్,స్వామి గౌడ్, నరసింహారావు,అనిల్ గౌడ్,నందు,వరలక్ష్మి ధీరజ్, నరేందర్ ముదిరాజ్,తిరుపతి, నరసింహ రాజు,సురేష్, దుర్గా రామ్, రాఘవేంద్ర, గోపాల్ భారతి భాయ్,స్థానిక బీజేపీ నాయకులు,బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన సెంట్రల్ జోన్ డిసిపి. కె. శిల్పవల్లి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం సెంట్రల్ జోన్ డి.సి.పి. కె. శిల్పవల్లీ ఆధ్వర్యంలో చిక్కడపల్లిలోని ఆర్టీసి కళ్యాణ మండపం,నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్,గాంధీనగర్‌లోని ముదిరాజ్ భవన్‌లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో ఆమె పాల్గొని ప్రత్యేకంగా రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో సైఫాబాద్ డివిజన్‌నుంచి 211 యూనిట్ల రక్తాన్ని,అబిడ్స్ డివిజన్‌నుంచి 114 యూనిట్లు, గాంధీనగర్ డివిజన్‌నుంచి 136 యూనిట్లు,చిక్కడపల్లి డివిజన్‌నుంచి 119 యూనిట్లు,మొత్తం 581 యూనిట్ల రక్తాన్ని రక్తదాతలనుంచి,పోలీసు అధికార,సిబ్బందినుంచి సేకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి,నిలోఫర్ ఆసుపత్రి, గాంధీ ఆసుపత్రికి చెందిన ఆర్.ఎం.ఓ.లు, డాక్టర్లు,సిబ్బందితోపాటు జోన్ అదనపు డి.సి.పి.,వివిధ డివిజన్ల ఏ.సి.పి.లు, ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లు, ఏ.ఎస్.ఐ.లు,పోలీసు సిబ్బందితోపాటు స్వచ్ఛంధ సంస్థలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పాటలు మధురం.!!




శ్రీ నటరాజ గాన కళా వేదిక వ్యవస్థాపకులు కొప్పరపు వెంక ట్రావు నిర్వహణలో సినీ సంగీత విభావరి జరిగింది. శారద ప్రార్ధనా గీతం ఆల పించారు.వంశీ కృష్ణ (బీజేపీ) ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

**ముషీరాబాద్‌మేజర్ న్యూస్**

# రంగ్ మేళా!!-

చిక్కడపల్లి త్యాగరాయగానసభలో బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహణలో బాలల దినోత్సవం కల్చరల్ సంబరం నిర్వహిస్తున్నారు.నవంబర్ 16న రంగ్ మేళా శీర్షికన ఈ వేడుక ఉంటుంది.ఆసక్తి గల బాలలు ఈ వేడుక లో పాల్గొనేందుకు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.62819 660045విక్కీ మాస్టర్ ను సంప్రదించవచ్చు ! : **ముషీరాబాద్‌మేజర్ న్యూస్**

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి మద్దతుగా శక్తి అభియాన్ బృందం ప్రచారం




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా శక్తి అభియాన్ బృందం విశేషంగా ప్రచారం నిర్వహించింది. హైదరాబాద్ కోఆర్డినేటర్ మెర్సీ ప్రియాంక ఆధ్వర్యంలో, జూబ్లీహిల్స్ కోఆర్డినేటర్లు రాచెల్ మెథారి, శ్రీవిద్య, ఆగ్నెస్ రీవ్స్ చురుకుగా పాల్గొని, కాంగ్రెస్ పార్టీ విజయానికి తమ వంతు కృషిని సమర్పించారు.

## ముంపు కాలనీలకు శాశ్వత పరిష్కారం కోసం భారీ స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మించాలి

### జలమండలి – జిహెచ్ఎంసి అధికారుల కో ఆర్డినేషన్ సమావేశంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ముంపు కాలనీలకు శాశ్వత పరిష్కారం చేయాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. జలమండలి కార్యాలయంలో జలమండలి – జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కో ఆర్డినేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా డివిజన్ పరిధిలోని వినూత్న కాలనీ, గాంధీనగర్ సౌత్, అఖిలాండేశ్వరినగర్, స్నేహమయినగర్, పివిఆర్‌కాలనీ తదితర కాలనీలు ముంపుకు గురవుతున్నాయనివాటికి శాశ్వత పరిష్కారం కోసం స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మించుకునే విధంగా ప్రణాళిక సిద్దం చేయాలని జిహెచ్ఎంసి, జలమండలి అధికారులు సమన్వయంతో సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ విషయంపై ఉన్నతాధికారులతో మాట్లాడి వీలైనంత త్వరలో సమస్య శాశ్వత పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కార్పోరేటర్ లచ్చిరెడ్డి విజ్ఞప్తి చేశారు. తీవ్రంగా ఉన్న సమస్యకు పరిష్కారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం బలరాంరాజు, ఇంజనీరింగ్ విభాగం డిఈ దామోదర్‌రావు, జలమండలి డిజిఎం రాజగోపాల్, ఇంజనీరింగ్ ఏఈ కార్తీక్, జలమండలి మేనేజర్ సత్యనారాయణ, సిరివెన్నెల తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంలో పూర్వస్థితి రావాలి

**రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 27 : పుస్తక పఠనం చేయడంలో పూర్వస్థితి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర సాంస్కృతిక, పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రముఖ రచయిత పెద్దూరి వెంకటదాసు రచించిన ప్రేమ చిగురించిన శుభవేళ కథా సంపుటి పుస్తకావిష్కరణ సభ జివిఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలోని ఇల్లు గ్రంథాలయంగా మారాలన్నారు. జీవన విధానంలో పుస్తకాలు ఓ భాగమన్నారు. టెక్నాలజీ యుగంలో కూడా పోలీస్ శాఖలు సేవలు అందిస్తూ పుస్తకాలు రాయడం గొప్ప విషయమన్నారు. భవిష్యత్తులో సమాజాన్ని మార్చే రచనలు చేయాలని ఆకాంక్షించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారుడు డాక్టర్ కెవి రమణ చారి దంపతులకు తొలి కృతిని అందజేశారు. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలా చారి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, నేటిజం దినపత్రిక సంపాదకులు బైస దేవదాసు, సాహితి కిరణం మాస పత్రిక సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు, ప్రముఖ కవి రచయిత డాక్టర్ పొరెడ్డి రంగయ్య తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు ప్రముఖ గాయని ఆమని నిర్వహణలో ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

# సైబర్ వల.. ఖాతా ఖాళీ

హయత్ నగర్, మేజర్ న్యూస్: సైబర్ వాళ్ళలో పడి ఓ మహిళ నగదును పోగొట్టుకున్న ఘటన ఎల్బినగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సద్గురు నగర్ కు చెందిన ఈశ్వరి భాయ్ తన గృహోపకరణాలను ఓఎల్ఎక్స్ వెబ్సైట్లో అమ్మకానికి పెట్టింది. ఓ వ్యక్తి ఆమె వాట్సాప్ ను సంప్రదించి ఫర్నిచర్ ను కొనుగోలు చేసేందుకు ఒప్పుకున్నాడు. ముందుగా వ్యక్తిగత లావాదేవీ నిర్ధారణ కోసం ఒక రూపాయి పంపామని చెప్పడంతో ఈశ్వరి బాయ్ కి తిరిగి ఆ మొత్తాన్ని పంపించమని సూచించారు. దీంతో ఆమె అలాగే చేయడంతో వెంటనే ఆమె తోటలో ఉన్న రూ.90000 డెబిట్ అయ్యాయి. వెంటనే అతడికి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. మోసపోయినట్లు గుర్తించిన ఈశ్వరి బాయ్ వెంటనే సైబర్ క్రైమ్ లో ఫిర్యాదు చేసింది. మేరకు కేసు నమోదు చేసుకుని మరియాప్తీ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నివాళి!



ముషీరాబాద్ మెజర్ న్యూస్ : తొలి తరం సినీ నేపథ్య గాయని రావు బాల సరస్వతి దేవికి గాయనీ గాయకులు సాహితీ వేత్తలు కళా సంస్థల అధినేతలు ఘన నివాళులు అర్పించారు. ఈ స్మృత్యంజ
త్యాగరాయ గానసభ లో జరిగింది. ఎం కే రాము( రసమయి) ఓలేటి కలగా కృష్ణ మోహన్ దైవజ్ఞ శర్మ విన్నకోట కిన్నర్ రఘురాం సురేఖా మూర్తి దుర్గ మాధవి శశికళా స్వామీ హిమబిందు బాల కామేశ్వర్ రావు తోపాటు రావు కుటుంబ సభ్యట్లు సూర్యా రావు పాల్గొన్నారు.

# లింగంపల్లి పురవీధుల్లో ఆకట్టుకున్న స్వయంసేవకుల కవాతు





కొండాపూర్,మేజర్ న్యూస్ : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా శేరిలింగంపల్లి నగర్ స్వయంసేవకుల పథ సంచలన కార్యక్రమం వైభవంగా, స్ఫూర్తి వంతంగా, కన్నుల పండుగగా, పాల్గొన్నవారికే కాకుండా చూసేవారికి కూడా ఉత్సాహాన్నిచ్చే విధంగా జరిగింది. ముందుగా జరిగిన సమావేశంలో సికింద్రాబాద్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ అచ్చవెల్లి భాను ప్రకాశ్ తమ వక్త సందేశంలో భాగంగా మాట్లాడుతూ హిందూ సంఘటన కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభించబడిందన్నారు. సంఘ్ స్వయంసేవకులకు క్రమశిక్షణ, దేశభక్తి వంటి ఉన్నతమైన సద్గుణాలు అలవడే విధంగా శిక్షణనిస్తుందన్నారు. సంఘం అంచెలంచెలుగా ఎదుగుతూ అనేక సమాజసేవా కార్యక్రమాలు చేస్తూ వచ్చిందన్నారు. కన్యాకుమారిలోని స్వామి వివేకానంద స్మారక కేంద్రం, శ్రీశైలంలోని ఛత్రపతి శివాజీ స్ఫూర్తికేంద్రం, అయోధ్యలోని భవ్యమైన శ్రీరామ మందిరం సంఘ కృషివల్లనే నిర్మించబడ్డాయన్నారు. తిరుమల పవిత్రత ఏడుకొండలు కాక రెండు కొండలకు పరిమితం చేయాలన్న ప్రతిపాదన, రామసేతు విధ్వంస ప్రతిపాదన సంఘ ఉద్యమాలవల్ల ఆగాయన్నారు. సంఘ పనిని సమాజమంతా కలిసి వేగంగా ముందుకు తీసుకువెళ్లి భారతదేశాన్ని తిరిగి విశ్వగురువు స్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ విభాగ్ సహ్ కార్యవాహ్ నారాయణ మూర్తి పాల్గొన్నారు. తర్వాత గణవేష్ (%uniform%) ధరించిన స్వయంసేవక్ లు అందరూ కాళ్ళు, చేతులు ఒకేసారి, ఒకే విధంగా కదుపుతూ సైనిక కవాతులాగా మనోహరంగా పథసంచలన చేస్తూ, గుల్మోహర్ చౌరస్తా నుడి ప్రారంభం అయి ప్రశాంతి నగర్, బాపు నగర్, గోపీనగర్, నెహ్రూ నగర్ , ఆదర్శ నగర్ బస్తీ వీధుల్లో సంచరించారు. సంఘ ఘోష్ (%RSS musical band%) లయబద్ధంగా వాదన చేస్తూ పథసంచలనకి అత్యంత ఉత్సాహం ఇచ్చింది. పరమపవిత్ర భగవా ధ్వజాన్ని పుష్పాలంకృతమైన వాహనంలో తెచ్చారు. బస్తీవాసులు పూలుచల్లి అడుగడుగునా స్వాగతం పలికారు.

# కాంగ్రెస్ నేతలకు ఘన స్వాగతం



ఎర్రగడ్డ.మేజర్న్యూస్.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసనసభ ఉప ఎన్నికల సందర్బంగా తమ ఇంటి ముందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలకు ప్రజలు ఘన స్వాగతం పులకుతున్నారు. ఈ మేరకు వినాయక్రావు నగర్లో సోమవారం ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎంపి మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణ , టీటీడీ బోర్డ్ మాజీ సభ్యులు మోహన్ కుమార్లకు ఆ పార్టీ నేత మాజీ కార్పొరేటర్ వనజా గౌడ్, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఆహుతులను శాలువా సత్కరించి ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారు. వయస్సుకు నిమిత్తం లేకుండా ప్రజల్లో నవీన్ యాదవ్పై ఉన్న గౌరవం ఆయన చేసిన సేవా కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీని తప్పకుండా విజయ పథంలో నిలబెడతాయని ముక్తకంఠంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ గౌడ్, అశోక్, ఆనంద్, రవీందర్, సురేందర్, శంకర్, సంతోష్ మహేందర్, రాఖేష్ , కుమార్, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# యువతి అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇంటి దగ్గరే ఉంటున్న యువతీ అదృశ్యమైన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జైపూర్ కాలనీకి చెందిన వరుస శారద తన కూతురుతో కలిసి నివాసం ఉంటుంది. ఆమె కూతురు పదవ తరగతి చదివి ఆపేసింది. గత రెండు సంవత్సరాలుగా ఇంట్లోనే ఉంటుంది. ఇన్స్టాల్ ఇటీవల చాటింగ్ ఎక్కువగా చేస్తుందని ఈనెల 26న తల్లి శారద మందలించడంతో అదే రోజు సాయంత్రం నుంచి కనిపించకుండా వెళ్ళింది. చుట్టుపక్కల, స్నేహితులు, బంధువుల ఊర్లో వెతికిన ఆచూకీ లభించలేదు. దీంతో తల్లి ఫిర్యాదు మేరకు కేతు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు తెలిపారు.

## విద్యార్థుల చేత త్రివర్ణ పతాక ప్రదర్శన

బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27): దేశ సేవలో ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల స్మరణార్థం సోమవారం ఏసీపీ నేతృత్వంలో మీర్పేట్ పోలీసు స్టేషన్ ఎస్ హెచ్ ఓ శంకర్ కుమార్ నాయక్, బాలాపూర్ ఎస్ హెచ్ ఓ సుధాకర్ లా ఆధ్వర్యంలో ఘనంగా "పోలీసు అమరవీరుల దినోత్సవం" నిర్వహించారు. ఈ సందర్భంగా మీర్పేట్ చౌరస్తా నుండి ప్రశాంతినగర్ వరకు, అదేవిధంగా బాలాపూర్ పోలీస్ స్టేషన్ నుండి మల్లాపూర్ చౌరస్తా వరకు పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొని విద్యార్థుల చేత త్రివర్ణ పతాకం ప్రదర్శించి అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు సమర్పణ చేసి, పోలీస్ బృందాలు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.

**IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-II ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS**
**AT :: MEDCHAL-MALKAJGIRI**
**O.S. 853 OF 2025**

Between:-
1. SMT. SNEHA SUNEEL KULKARNI W/o. Late Suneel Sudhakar Kulkarni; Aged : 65 Years; Occ: Homemaker; R/o. H.No. 5-9-67/54, STREET No.2, SRI DEVI KALYAN ESTATES, SAI BAB TEMPLE, YAPRAL, ALWAL, MEDCHAL-MALKAJGIRI, TELANGANA-500087.
2. SMT. KETAKI SUNEEL KULKARNI D/o. Late Suneel Sudhakar Kulkarni ; Aged : 39 Years; Occ: Dentist; R/o. H.No. 5-9-67/54, STREET No.2, SRI DEVI KALYAN ESTATES, SAI BAB TEMPLE, YAPRAL, ALWAL, MEDCHAL-MALKAJGIRI, TELANGANA-500087.
3. J T JUHI @ JUHI SUNEEL KULKARNI W/o J T NISHANTH; Aged :34 Years; Occ: Homemaker; P.NO E-3, LAKSHMI PURAM COLONY, NEAR DIGIAM SHOW ROOM, AS RAO NAGAR ECIL POST, KAPRA, MEDCHAL-MALKAJGIRI, TELANGANA-500087.

**...PLAINTIFFS**

**A N D**

1. THE TAHSILDAR OF ALWAL, MRO Office, 5-1063/3,Father Balaiah Nagar.Old Alwal Road, Secunderabad, Telangana-500010
2.All Concerned **...DEFENDANTS**

To
All Concerned **....DEFENDENT No.2**

**NOTICE**

Please take notice that the above suit is filed for declaration to declare the plaintiffs as legal heir of Late Suneel Sudhakar Kulkarni. The suit is posted to **28-11-2025** for appearance if any person or persons having any objection/claims kindly appear either in person or through an advocate in the above Court at **10:30 A.M.** on the above said date, as otherwise the matter will be decided on merits.

// BY ORDER OF THE COURT//
Sd/- **M.SRINIVAS GOUD**
**M. RAMANJANEYULU, ADVOCATES**
H.No.2-2-1043/A, 1ST Floor, Amberpet Hyderabad.

**IN THE COURT OF THE III JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT**
**At : HYDERABAD**
O.S. No. 3756 OF 2025

Between:
Smt. Radha Bai alias Rekha Bai, & Others ..Plaintiffs

AND

1. Tahsildar /MRO Nampally Mandal, Hyderabad & All concerned
....Defendants

To
All Concern

Please take notice that the plaintiffs have filed suit for declaration to declare the legal status/ heirs of LATE B. SURENDER SINGH in O.S. No.3756 of 2025 and the same is posted to 07.11.2025 at 10.30 A.M. for appearance and objections. Incase anybody having any claims in the above suit, they may approach the above mentionedHon'ble Court with their claims. Otherwise the matter will be decided in ex-parte.

( BY ORDER OF THE COURT )
**K.BHARAT**
Advocate
H.No.14-2-92 Goshamahal
Hyderabad.
Cell.No.6300648705

# డ్రగ్స్ నిర్మూలినకు నిరంతర పోరాటం చేయాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సామాజిక రుగ్మతలకు మూలకారణమైన గంజాయి, డ్రగ్స్ నిర్మూలించేందుకు నిరంతర పోరాటం చేయాలని టిజెఎస్ అధ్యక్షుడు , తెలంగాణ రాష్ట్ర భాష, సంస్కృతిక, సామాజిక, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు సలహా కమిటీ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎం. కోదండ రామ్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ, తెలంగాణ ప్రజానాట్య మండలి సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ నిజాం కళాశాల ఆడిటోరియంలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం "ఎంజాయ్ పేరుతో గంజాయ్ వద్దు" అనే నినాదంతో 'బస్సు కళా జాత' పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న బస్సు యాత్రను కోదండరామ్ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు ఆడిటోరియంలో 'మనిషి విలువలు, డ్రగ్స్ భారిన పడుతున్న విద్యార్థులు' ఆ కుటుంబ పరిస్థితులపైన ప్రదర్శించిన వీధి నాటకం విద్యార్థులను ఎంతో ఆకట్టుకున్నది. డ్రగ్స్ సంబంధించి పలు గేయాలను ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా నాట్య మండలి కళాకారులు ఆలపించారు. అనంతరం కోదండరామ్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి పిలువని చెడు స్నేహితులని, ఈ వ్యసనాలు మనిషి శరీరాన్ని, మెదడును, మనసును నియంత్రిస్తాయని తెలిపారు. వ్యాసనాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. ఈ వ్యసనం ఆర్థిక విద్వాంసాన్ని , పర్యావరణానికి నష్టం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ అతి కొంది మంది సంపన్నులకే పరిమితమైన డ్రగ్స్ ప్రస్తుతం గ్రామాలకు కూడా చేరిందని, వీటి నిర్మూలనకు విస్తృతమైన ప్రచారం చేపట్టాలని కోదండరామ్ సూచించారు. డ్రగ్స్ , గంజాయి నిర్మూలనకు బస్సుజాత చేపడుతున్న ప్రజా నాట్య మండలిని ఆయన అభినంధించారు.నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ.వి. రాజశేఖర్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయికి అలవాటు పడితే భవిష్యత్ అంధాకారంగా మారుతుందని సూచించారు. తెలంగాణ ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి పట్ల రాష్ట్ర వ్యాప్తంగా మరింత అవగాహన కల్పించేందుకు బస్సుజాతను నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజా నాట్య మండలి ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర భాష,సంస్కృతిక, సామాజిక, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు సలహా కమిటీ సభ్యులు పల్లె నర్సింహ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయిని నిర్మూలించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా బస్సు జాతను నిర్వహిస్తున్నామని, పాలమూరు, మహాత్మాగాంధీ, కాకతీయ , శాతవహన, తెలంగాణ యూనివర్సిటీలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో నిజాంకళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రేణుక, కళాశాల కో ఆర్డినేటర్లు మంజుల, వెంకటేశ్వర్లు, సుదర్శన్ తదితరులు హాజరయ్యారు. ప్రజా నాట్య మండలి ఉపాధ్యక్షులు కె.లక్ష్మీనారాయణ , కె. ఉప్పలయ్య, సహాయ కార్యదర్శి ఎ.రవి, కళాకారులు రాము, సైదులు, విజయ్, శ్యామ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్‌జివోస్ హైదరాబాద్–రాష్ట్ర క్షయ ప్రదర్శన యూనిట్‌కు నూతన కార్యవర్గం ఏర్పాటు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.వోస్. హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. విక్రమ్‌కుమార్,కార్యదర్శి కురాడి శ్రీనివాస్‌ల ఆదేశాలమేరకు జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ కార్యాలయం,రాష్ట్ర క్షయ వ్యాధి ప్రదర్శన కేంద్రం,ఎస్.ఆర్.నగర్ యూనిట్‌కు నూతనంగా ఏన్నికలు జరిగాయి. ఈ ఏన్నికలకు ఏన్నికల అధికారిగా ఖాలీద్ అహ్మద్,సహా ఏన్నికల అధికారిగా వి. శ్రీధర్‌లు నియమితులయ్యారు. వీరి సమక్షంలో యూనిట్‌కు నూతనంగా ఏన్నికలు జరిగాయి. ఈ ఏన్నికల్లో నూతనంగా ఏన్నికైన వారి కార్యవర్గం పేర్లను ఏన్నికల అధికారులు ప్రకటించారు. అధ్యక్షులుగా ఎం.డి. లతీఫుద్దీన్ షరీఫ్, ఉపాధ్యక్షులుగా మీర్ ఆదిల్ హసన్, కార్యదర్శిగా ఎం. ప్రవీణ్‌కుమార్,సంయుక్త కార్యదర్శిగా ఎం. రమేష్, కోశాధికారిగా మహ్మద్ అబ్దుల్ వహీద్,కార్య నిర్వాహక కమిటీ సభ్యులుగా పి. ప్రమోద్‌కుమార్,పి. బాలకుమార్, జైదీప్ సునీల్ చుంగీలు ఏన్నికయినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఏన్నికైన కమిటీ కార్యవర్గంకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతర ం నూతనంగా ఏర్పాటు అయిన నూతన కమిటీ ప్రతినిధులు ప్రత్యేకంగా జిల్లా కమిటీ నేతలను,ఏన్నికల అధికారులను శాలువాకప్పి,పూలవేసి ఘనంగా సత్కరించారు.

## డిసెంబర్ 6న ఫాసిజానికి వ్యతిరేకంగా అఖిలభారత సదస్సు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆర్ఎస్ఎస్ పాసిజానికి వ్యతిరేకంగా డిసెంబర్ 6న హైదరాబాద్ నగరంలో అఖిల భారత సదస్సు నిర్వహిస్తున్నామని నిర్వాహ కమిటీ సభ్యులు ప్రకటించారు. సోమవారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ (ఎం ఎల్) రెడ్ స్టార్ జాతీయ కార్యదర్శి పి జె జెమ్స్, ఎం సైదయ్య, వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా నేత వసీం, జమాతే ఇస్లామిక్ హిందూ సభ్యులు పాసి యుద్దీన్ లు పాల్గొని మాట్లాడారు. దేశంలో ఆర్ఎస్ఎస్, బిజెపి నీడన ఫాసిజం పాలన సాగుతుందని విమర్శించారు. వీరు దేశాన్ని హిందూ రాష్ట్రంగా మార్చాలనేదే అంతిమ లక్ష్యంగా సాగుతున్నారు. ఈ విధానంతో ముస్లింలు రెండో తరగతి పౌరులుగా దేశములో నిలిచిపోతారని ఆవేదన చెందారు. దళితులు సైతం తమ హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని సూచించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 26న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సయ్యద్ కమల్ హాతర్ అధ్యక్షతన బావ సారూప్యత కలిగిన సంస్థలతో సమావేశం జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాబ్రీ మసీదు కూల్చిన డిసెంబర్ 6న నగరంలో అఖిల భారత సదస్సు నిర్వహించాలని తీర్మానించినట్లు తెలిపారు. దీనికి ఛైర్మన్ గా సీనియర్ న్యాయవాదులు సయ్యద్ కమల్ అథర్, కన్వీనర్ గా ఆర్ మానసయ్య లను ఎన్నుకున్నట్లుగా తెలిపారు.

## శ్రీ వేంకటేశ్వర వేదాంతవర్ధిని సంస్కృత కళాశాలలో టెన్నిస్, వాలీ బాల్ ఎంపికైన విద్యార్థులకు అభినందనలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నగరంలోని శ్రీ వేంకటేశ్వర వేదంతవరదిని సంస్కృత కళాశాల విద్యార్థులు టెన్నిస్, వాలీబాల్ సీనియర్ విభాగంలో రాష్ట్రస్థాయి ఎంపికలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిలో మన కళాశాల విద్యార్థులు ఎస్ శివకృష్ణ , భీమ్ శంకర్ టెన్నిస్, వాలీబాల్ జాతీయ స్థాయి పోటీలకు నవంబర్ 14 న ఢిల్లీ లో జరిగే పోటీల్లో తెలంగాణ జట్టు తరపున ఎంపికయ్యారు. ఈ మేరకు ప్రధానాచార్యులు డాక్టర్ బానోతు సురేందర్ వారిని అభినందించారు. అలాగే కళాశాల పిఇటి సునీత అధ్యాపకులు ఉపాధ్యాయులు కూడా ఎంపికైన విద్యార్థులను అభినందించారు.



## ఇన్వెస్టర్ల కాళ్లపై పడి క్షమాపణ కోరు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ధన్వంతరి ట్రస్ట్ పేరుతో ఇన్వెస్టర్లను మోసగించిన కమలాకర్ శర్మ తక్షణమే ఇన్వెస్టర్ల కాళ్లపై పడి క్షమాపణ కోరుకోవాలని విక్టిమ్స్ రైట్స్ ప్రొటెక్షన్ ట్రస్ట్ సభ్యులు సూచించారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఇన్వెస్టర్లు శేషగిరిరావు , రాఘవ శర్మ లతో కలిసి గిరి ప్రసాద్ శర్మ మీడియాతో మాట్లాడారు. ఈ మోసంలో నాంపల్లి ఎం.ఎస్.జే కోర్టు కమలాకర్ శర్మను దోషిగా తేల్చిందని అన్నారు. అతని ఆస్తులు అమ్మి మోసపోయిన ఇన్వెస్టర్లకు చెల్లించాలని కోరిందన్నారు. కానీ నిందితుడు సిసిఎస్ కు తప్పుడు ఆదాయ వివరాలను చూపుతూ ఇన్వెస్టర్లకు ఇవ్వలేనని సూచిస్తున్నట్లుగా తెలిపారు. దీనిపై తాము హైకోర్టులో ఇంప్లీఎడ్ పిటీషన్ సైతం వేశామని, నిందితుడి బెయిల్ రద్దు పిటిషన్ కూడా వేస్తామని వెల్లడించారు. తిరుపతి అగ్రహారం ల్యాండ్ అమ్ముకుని తను వద్ద ఏమీ లేదని చూపడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇలాంటి మోసపూరిత చర్యలను ఆపకుంటే దేహశుద్ధి చేస్తామని వారు హెచ్చరించారు.

## శ్రీగిరి పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర ఆలయంలో ఘనంగా ఘృతకుంభాభిషేకం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ శ్రీనివాసనగర్ శ్రీగిరి పద్మావతి, గోదా సమేత ప్రసన్న వెంకన్నస్వామి ఆలయ ప్రాంగణంలో జీర్ణోద్ధరణ పూర్వక మహాసంప్రోక్షణ మహాకుంభావిషేకంతో పాటు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదపండితుల నేతృత్వంలో స్వామివారి మూలవిరాట్, ఉత్సవ విగ్రహాలకు పాలు, పెరుగు, తేనెలతో అభిషేకం చేశారు. మొదటిసారిగా మామునిగల్ తిరునక్షత్ర ఉత్సవం, కోయిల్ ఆల్వార్ తిరుమంజనం నిర్వహించి, అర్చకులు, ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి గర్భాలయాల్లో గంధం, పచ్చకర్పూరం, కుంకుమపువ్వు తదితర సుగంధ ద్రవ్యాలతో లేపనం చేశారు. ఈ నెల 28వ తేది మంగళవారం స్వపనం, మూలమంత్రహోమం, ధాన్యాధివాసం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈ.ఓ. రాజేష్ కుమార్, కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు బసవరాజు శ్రీనివాస్, తమ్మన వేణుగోపాలరావులు తెలిపారు. ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై జీర్ణోద్ధరణ పూర్వక మహాసంప్రోక్షణ మహాకుంభాభిషేకం, ఆధ్మాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అప్పాల శ్రీశైలం యాదవ్ కుమార్తె జాగృతి వివాహం పురస్కరించుకుని వధూవరులను ఆశీర్వదించిన సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఖైరతాబాద్ ఎంఎల్ఏ దానం నాగేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతురావు తోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు. **మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్**

# పోలీసు అమరవీరుల సంస్మరణ మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న రాష్ట్ర డి.జి.పి. బి. శివధర్‌రెడ్డి








సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించినట్లు రాష్ట్ర డి.జి.పి. బి. శివధర్‌రెడ్డి అన్నారు. సోమవారం పేట్లబర్జులోని సిటీ ఆర్మ్‌డ్ హెడ్ క్వార్టర్స్ కేంద్రంలో డి.సి.పి.రక్షిత కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన కార్యక్రమంలో రాష్ట్ర డి.జి.పి. ముఖ్య అతిథిగా విచ్చేసి,ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డి.జి.పి. బి. శివధర్‌రెడ్డి మాట్లాడుతూ వంశపార్యపరంగావచ్చే రక్త రుగ్మత అయిన తలసేమియాతో బాధపడుతున్న రోగులకు సహాయం అందించేందుకు మెగా రక్తదాన శిబిరాన్ని 3,600 మంది దాతలతో నిర్వహించడం జరిగిందన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని,ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి, ఏడాదికి కనీసం రెండు లేదా నాలుగు సార్లు స్వచ్ఛంధంగా రక్తదానం చేయాలన్నారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలద్వారా ప్రతి ఏటా సుమారు 8,000మంది ప్రాణాలు కోల్పోతున్నారని,వారిలో చాలా మందికి సకాలంలో రక్తం అందకపోవడంకూడ ప్రధాన కారణంగా నిలిచిందన్నారు. తలసేమియా రోగులకు ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం అవసరమని,తలసేమియా ఆనేది అవగాహనతో నివారించదగిన వ్యాధిఅని,కోవిడ్ సమయంలో సైబరాబాద్ కమీషనర్‌గా వి.సి. సజ్జనర్ హాయంలో అందించిన సేవలు ఎంతో మర్చిపోలేనివన్నారు. వి.సి. సజ్జనర్ హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించి పెద్ద ఏత్తు రక్తదాన శిబిరాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమని ఆయన ప్రశంసించారు. నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ప్రసంగిస్తూ యువత రక్తదానంలో స్వచ్ఛంధంగా పాల్గొని,తలసేమియా నివారణపై అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలన్నారు. హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని అన్ని జోన్లలో 12 మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి, 3,500 యూనిట్ల రక్తాన్ని సేకరించాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలకు నివాళిగా ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు,ప్రజలు సామాజీక బాధ్యతగా ముందుకువచ్చి, వారి శుభకార్యాల సందర్భంలోను రక్తదానం చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు,ఏమర్జెన్సీ ఆపరేషన్ల సమయంలో రక్తం చాలా అవసరం ఉంటుందని, నేడు సేకరించిన రక్తం యూనిట్లను తలసేమియా రోగులకుకూడ అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన పోలీసు అధికారులకు,తలసేమియా ఫౌండేషన్,సికిల్ సెల్ సోసైటీ,రెడ్ క్రాస సోసైటీ,లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్,రోటరీ క్లబ్ వంటి స్వచ్ఛంధ సంస్థలకు,ఉస్మానియా,గాంధీ, కింగ్ కోఠి,నిలోఫర్,ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రులు,చిరంజీవి బ్లడ్ బ్యాంక్,ఐ.పి.ఎం. నారాయణగూడ,నిమ్స్,శ్రీనిధి బ్లడ్ బ్యాంక్స్ వంటి వైద్య సంస్థల ప్రతినిధులకు,స్వచ్ఛంధంగా రక్తాన్ని దానం చేసిన రక్తదాతలకు,పోలీసు సిబ్బందికికూడ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు నగరపపోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ తెలిపారు. నేడు మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించిన ప్రాంతాలు అబిడ్స్ డివిజన్ కార్యాలయం,అంబర్‌పేట్‌లోని మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్,,పంజాగుట్టలోని జయ గార్డెన్,మాసబ్‌ట్యాంక్‌లోని బంజార ఫంక్షన్ హాల్, సికింద్రాబాద్‌లోని పద్మశాలి భవన్, సౌత్ జోన్ తరపున బషీర్ ఫంక్షన్ హాల్‌లో,సౌత్ వెస్ట్ జోన్ తరపున మెహిదీపట్నం రింగ్‌రోడ్డు లక్ష్మినగర్ చౌరస్తాలోని కింగ్ క్లాసికల్ ఫంక్షన్ హాల్‌లో,పేట్లబుర్జ్‌లోని సి.ఏ.ఆర్.హెడ్ క్వార్టర్స్‌లో,ఇతర స్థలాల్లోకూడ మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగిందని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సి.వి. ఎం. శ్రీనివాస్, జాయింట్ సి.పి. తఫ్సీర్ ఇక్బాల్,కార్ డి.సి.పి.రక్షిత కృష్ణమూర్తి,స్పెషల్ బ్రాంచ్ డి.సి.పి. కె. అపూర్వారావు, ట్రాఫిక్ డి.సి.పి. ఆర్.వెంకటేశ్వర్లు, సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్,ఉమెన్ సేఫ్ట్ డి.సి.పి. పి. లావణ్య నాయక్ జాదవ్,బ్లడ్ బ్యాంకుకు సంబంధించిన డాక్టర్లు,ప్రతినిధులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రచారంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ :జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలుపించేందుకు కూన శ్రీశైలం గౌడ్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రచారంలో పాల్గొన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేట్ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి జరుగుతున్న ప్రజా పాలన విధానాన్ని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు అనునిత్యం తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ పై అసత్యలను అంటకట్టి గెలవాలని చూడటం వారి భ్రమ మాత్రమే అని అన్నారు. చిన్న శ్రీశైలం యాదవ్ తో సహాయం కోరిన వారే ఈరోజు అసత్యాన్ని ప్రచురించడం చాలా బాధాకరమని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ గెలుపుపై నియోజకవర్గం ప్రజలు గట్టి నమ్మకంతో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవుల రాజిరెడ్డి, రవీందర్ రెడ్డి, నర్సింహా రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 30న విద్యా సంస్థల బంద్ : ఎస్ఎఫ్ఐ




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తక్షణమే పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్30న రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పి.జీ. మరియు ఇంజనీరింగ్, ఫార్మసి, మెడికల్, ఇతర ప్రొఫెషనల్ విద్యాసంస్థలు, యూనివర్శిటీల బంద్ కు ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చింది. బంద్ జయప్రదం కోసంసోమవారం లిసుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష్య, కార్యదర్శులు ఎస్.రజనీకాంత్, టి.నాగరాజు, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.మమత,రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అశోక్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కార్తీక్, లెనిన్,హైదరాబాద్ జిల్లా నాయకులు నాగేందర్, స్టాలిన్ లతో కలిసి విలేకరులతో సమావేశం నిర్వహించారు.

# ఆటోవారికి ఉపాధి లేదు.. బస్తీదవాఖానలో సౌకర్యాలు లేవు

### – కాంగ్రెస్ ప్రభుత్వంపై గులాబీ నేతల మండిపాటు



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ఎన్నికల సమయంలో అది చేస్తాం.ఇది చేస్తామని అధికాంలోకి వచ్చిన అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మొండి చేయి చూపిస్తుందని బీఆర్ఎస్ పార్టీ నేతలు మండిపడ్డారు. శ్రీరాంనగర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు మాణిక్ రావు, అనిల్ జాదవ్, మాజీ శాసనసభ్యులు వినయ్ భాస్కర్, పట్నం నరేందర్ రెడ్డి, అంజయ్య యాదవ్ మాట్లాడుతూ నగరంలో ఉపాధి దొరుకుతుందన్న ఆశతో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలనుండి ఇక్కడి వచ్చి ఆటోలపై ఆధారపడ్డ కుటుంబాలు నేడు దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారు. గంటలు వేచిచూస్తున్నా ప్రయాణికులు రాకపోవడం, కుటంబ పోషన, ఇంటి అద్దె, కరెంట్ వాటర్ బిల్లులు కట్టుకోలెక ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంటున్నారు. పురుషుల వద్ద డబుల్ చార్జ్ వసూలు చేయడం ఏమిటని మండిపడ్డారు. పేద ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించాలని బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో బస్తీ దావకానలు ఏర్పాటు చేస్తే నేడు అక్కడ మందులు ఉండవు, సౌకర్యాలు ఉండవని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైవర్ల కష్టాలు తెలుకోవాలని ఆటోలో ప్రయాణం చేస్తున్న క్రమంలో స్థానిక ప్రజలు సైతం తమ గోడు వినిపించి బీఆర్ఎస్ పాలనలో సంక్షేమం కోసం కేసీఆర్ ఎంతో చేశారు. జూబ్లీహిల్స్‌లో తప్పకుండా కారుకు ఓటు వేస్తామని ముందుకు రావడం బీఆర్ఎస్ పార్టీపై వారికి ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తుందని పేర్కొంటు ప్రజలు పడుతున్న ఇబ్బందులు దూరం కావాలంటే, కాంగ్రెస్ ప్రభుత్వానికి కనివిప్పు కలుగాలంటే రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునితా గోపీనాథ్‌కు అండగా ఉంటు కారు గర్తుపై ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## చందానగర్ సర్కిల్ ప్రజావాణికి 20 ఫిర్యాదులు




చందానగర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 20 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.అందులో ఇంజనీరింగ్ విభాగంలో 3 , టౌన్ ప్లానింగ్ విభాగంలో 07 , రెవెన్యూ -5 ,విద్యుత్ 1 ,యుబిడి 2 ,ఏఎంఓహెచ్ 2 ఫిర్యాదులు అందాయని అధికారులు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ కమిషనర్ శశిరేఖ సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసీపీ నాగిరెడ్డి, ఏఎంఓహెచ్ కేఎస్ రవి, ఇతర శాఖల అధికారులు శ్రీదేవి, చిన్న, సమీరా, లక్ష్మీ ప్రియ ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే పరేడ్‌కు హయత్ నగర్ డిగ్రీ కాలేజ్ విద్యార్థి ఎంపిక



హయత్ నగర్, మేజర్ న్యూస్: గుజరాత్ రాష్ట్రం పటాన్ లోని హేమచంద్రచార్య నార్త్ గుజరాత్ యూనివర్సిటీలో అక్టోబర్ 31 నుంచి నవంబర్ 9 వరకు నిర్వహించే వెస్ట్ జోన్ ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ 2025 కి హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో బీకాం థర్డ్ ఇయర్ చదువుతున్న విద్యార్థి, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 వలంటీర్ పి. మీనా ఎంపిక అయినట్లు ప్రిన్సిపల్ సురేష్ బాబు తెలిపారు. అక్కడ పది రోజులపాటు జరిగే శిక్షణలో పాల్గొంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీనా ను ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎస్ శారదా దేవి, డాక్టర్ ఈ యాదగిరి రెడ్డి, అధ్యాపకులు రమాదేవి, సుబ్రహ్మణ్యం, బాల, ఎన్సిసి ఆఫీసర్ ధనరాజ్, లైబ్రేరియ న్ దుర్గాప్రసాద్ అభినందించారు.



# ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా చదవొద్దు

## మాజీ ఐఏఎస్ జయప్రకాశ్ నారాయణ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: మన విద్యా వ్యవస్థలో పునాదులు బలంగా లేవని ర్యాంకులు మాత్రమే కాదని కాన్సెప్ట్ అప్లికేషన్, ఆలోచన స్వాతంత్ర్యం అవసరమని మాజీ ఐఏఎస్ జయప్రకాశ్ నారాయణ అన్నారు. నగరంలోని ఓ హోటల్లో సోమవారం జరిగిన లాయిడ్ గ్రూప్స్ ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ లోగో లాంచ్ కార్యక్రమంలో ఆయన మాజీ జేడీ లక్ష్మినారాయణ, సివిల్స్ అకాడమీ చైర్మన్ బాల లతతో కలిసి పాల్గొన్నారు. లోగో లాంచ్ అనంతరం నిర్వహించిన ప్యానెల్ డిస్కషన్లో జయ ప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా చాలా మంది విద్యార్థులు దశాబ్ధాల పాటు చదువుతూ తమ జీవితాలను పాడు చేసుకంటున్నారని సమాజంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని అన్ని వైపులా విద్యార్థులు ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం పరమావధిగా భావించొద్దు అని అన్నారు. మన విద్యా వ్యవస్థలో పదో తరగతి నుంచే మూస పద్ధతి బోధన విద్యార్థుల సృజనాత్మకతను అణిచివేస్తోందని పరీక్షలు ర్యాంకులు మాత్రమే కాదని కాన్సెప్ట్ తరహా బోధన అవసరమని అన్నారు. మాజీ జేడీ లక్ష్మినారాయణ మాట్లాడుతూ విద్య భయాన్ని తొలగించే విధంగా ఉండాలి కానీ భయాన్ని కలిగించే విధంగా ఉండకూడదని ప్రస్తుత సమాజంలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటుండటం ఆందోళన కలిగించే అంశమని అన్నారు. విద్యార్థి తన కాళ్ళపై తనే నిలబడే విధంగా చేయడమే నిజమైన విద్య అని అన్నారు. సివిల్స్ అకాడమీ చైర్మన్ బాలలత మాట్లాడుతూ కాన్సెప్ట్ బేస్డ్ టెక్నాలజీ బేసడ్, టెక్నాలజీ డ్రైవ్డ్ ఎడ్యుకేషన్ అవసరమని ధనిక్ భారత్ ఇనిస్టిట్యూషన్స్ వర్చువల్ రియాలిటీ క్లాస్ రూమ్స్తో విద్యార్థులకు ఆధునిక విద్య అందించడం అబినందనీయమని అన్నారు. అనంతరం లాయిడ్ గ్రూప్స్ సంస్థ సీఎండి విక్రమ్ నారాయణ మాట్లాడుతూ విద్యారంగంలో సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతోనే ధనిక్ భారత్ ఇనిస్టిట్యూషన్స్ను స్థాపించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ మహేష్ కవతేకర్, ధనిక్ భారత్ సంస్థల డైరెక్టర్లు విక్రమ్ అజయ్ బాబు, విక్రమ్ సురేంద్ర, సీఏ భీముని తిరుపతిరెడ్డి, కందిమళ్ల సాంబశివరావు, ఆళ్ల గిరిబాబు, విజయ్భాస్కర్, విక్రమ్ రాఘవ, విక్రమ్ నాగార్జున, పూర్ణ చంద్రరావు, కొమ్మినేని మురళి, రాయపాటి ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బంజారా భారత్ స్వర్ణోత్సవాలు




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : న్యూఢిల్లీలో వచ్చేనెల 19 నుంచి 25 వరకు బంజారా భారత్ స్వర్ణోత్సవాలు నిర్వహిస్తున్నామని బంజారా భారత్ వ్యవస్థాపకులు, మాజీ ఎంపీ రవీందర్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బంజారా నేతలు రామావత్ బోనాల నాయక్, హనుమాన్ నాయక్ ,రవి నాయక్ ,రాథోడ్, ఎస్పీ నాయక్, భానోత్ నవీన్ లతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి దేశంలోని ప్రతి రాష్ట్రం నుంచి 5 మంది ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. బంజారా సమాజ అభివృద్ధికి బాటలు వేసిన బంజారా మాత మాజీ ప్రధాని ఇందిరమ్మకు ఈ స్వర్ణోత్సవాలలో పుష్ప మాల్యార్పణ సమర్పించనున్నట్లు తెలిపారు. తెలంగాణ బిడ్డల ప్రాణత్యాగాలకు చెల్లించి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన సోని అమ్మకు ఈ సందర్భంగా పాలాభిషేకం నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్రం ఇవ్వడమే కాకుండా బంజారా గిరిజనులకు రిజర్వేషన్లను ఆరు శాతం నుండి పది శాతానికి పెంచి తమ ప్రగతికి దోహదపడిన సోనియమ్మను బంజారా జాతి మరువదని కొనియాడారు. అంతేకాకుండా దేశవ్యాప్తంగా అన్యాక్రాంతమవుతున్న బంజారా భూములను తిరిగి తమ సమాజానికి అందజేయాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

# హెరిటేజ్ ఫుడ్స్ 'గెట్-ఎ-వే'లో మెజారిటీ వాటా సొంతం చేసుకుంది

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ డెయిరీ సంస్థ హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ ఆరోగ్యకరమైన డెజర్ట్ విభాగంలో తన స్థానం మరింత బలోపేతం చేస్తూ 'గెట్-ఎ-వే' బ్రాండ్ను కలిగిన పీనట్ బటర్ అండ్ జెల్లీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో మెజారిటీ వాటాను సొంతం చేసుకున్నట్లు ప్రకటించింది. ఈ శాతం ఒప్పందం ద్వారా హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ 51 శాతం వాటాను ప్రస్తుత ఇన్వెస్టర్ల నుండి కొనుగోలు చేసింది. మిగతా 49% వాటాను సంస్థ వ్యవస్థాపకులు కొనసాగించనున్నారు. అదనంగా, 2026 మార్చి నాటికి మరో 20% వాటాను కొనుగోలు చేసే అవకాశాన్ని కూడా హెరిటేజ్ ఫుడ్స్ పొందింది. ఈ వ్యూహాత్మక పెట్టుబడి హెరిటేజ్ ఫుడ్స్ " విజన్ 2030"లో భాగంగా వేగంగా పెరుగుతున్న ఐస్క్రీమ్ మరియు హెల్తీ డెజర్ట్ విభాగాల్లో విస్తరణకు దోహదం చేస్తుంది. ఆరోగ్యాన్ని కాపాడుతూ రుచికరమైన ఆహారాలను ఆస్వాదించాలనే కొత్త తరం వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా హెరిటేజ్ ఫుడ్స్ ఆరోగ్యకరమైన, ప్రోటీన్ ఆధారిత, నో యాడెడ్ షుగర్ ఉత్పత్తుల ద్వారా విభిన్నతను సృష్టించబోతోంది. ఈ సందర్భంగా హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి బ్రహ్మణి నారా మాట్లాడుతూ "గెట్-ఎ-వే సొంతం చేసుకోవడం మా విజన్ 2030 దిశగా ఒక ముఖ్యమైన అడుగు. మా మూడు దశాబ్దాల డెయిరీ అనుభవం, తయారీ నైపుణ్యం 'గెట్-ఎ-వే' యొక్క కొత్తతరం ఉత్పత్తి ఆవిష్కరణలతో కలుస్తాయి. ప్రోటీన్, నో-షుగర్, ఆరోగ్య ప్రాధాన్యత గల ఉత్పత్తులు మా పోషక విలువలపై నిబద్ధతను బలపరుస్తాయి," అని అన్నారు. గెట్-ఎ-వే 2018లో స్థాపించబడి 2022లో సంస్థగా నమోదు అయ్యింది. ఈ బ్రాండ్ వే ప్రోటీన్, సహజ స్వీటెనర్లతో తయారుచేసిన ఐస్క్రీములు, డెజర్ట్స్ ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుతూ రుచికరమైన ఆహారాన్ని అందిస్తోంది. భారతదేశంలో ఆరోగ్యంపై దృష్టి పెట్టిన




కొత్త తరానికి ఈ బ్రాండ్ ప్రత్యేక ఆకర్షణగా మారింది.సంస్థ సీఈఓ జాష్ షా మాట్లాడుతూ "హెరిటేజ్ ఫ్యామిలీతో కలవడం మా ప్రయాణంలో ఓ మలుపు. హెరిటేజ్ తయారీ సామర్థ్యం, పంపిణీ శక్తి, వ్యూహాత్మక దిశాబోధనతో కలిసి దేశవ్యాప్తంగా మా ఉనికిని మరింత విస్తరించగలుగుతాం," అన్నారు. ప్రస్తుతం గెట్-ఎ-వే రోజుకు 8,000 ఆర్డర్లు నెరవేర్చుతూ, దేశంలోని 35కి పైగా నగరాల్లో సేవలందిస్తోంది. 2025 ఆర్థిక సంవత్సరంలో డబుల్ డిజిట్ రెవెన్యూ సాధించగా, 2026 నాటికి రెవెన్యూ రెట్టింపు అవుతుందని అంచనా. ఈ కొనుగోలు ద్వారా హెరిటేజ్ ఫుడ్స్ "సూపర్ ప్రీమియం" మరియు "హెల్తీ డెజర్ట్" విభాగాల్లో బలమైన స్థానం సంపాదించనుంది. ఇది రుచి, ఆరోగ్యం, జాగ్రత్తతో కూడిన వినియోగం మధ్య సమతౌల్యాన్ని సృష్టించే దిశగా సంస్థను ముందుకు తీసుకెళ్తుంది.

# మాధురి -మధు ప్రణీతం కథలు ఆవిష్కరణ!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :అమెరికా తెలుగు రచయిత్రి డా. మాధురి ఇంగువ సరికొత్త కథల సంపుటి "మధుప్రణీత%శీ%" .."చాక్లెట్ రూమ్ కేఫ్ " లో సాయంత్రం 5గంటలకు ప్రముఖ సినీ దర్శకులు, నటులు, రచయిత రాజ్ మాదిరాజు చేతుల మీదుగా ఆవిష్కృతం అయింది. ఆయన మాట్లాడుతూ "మాధురి గారి రచనలలో హాస్యం మాత్రమే కాకుండా ఫెమినిస్ట్ భావాలు , సమకాలీన సమాజంలోని సమస్యల సమగ్ర చర్చ కనిపిస్తాయి. ఆ సమస్యల గురించి కొత్తకోణంలో చర్చించడం వాటికి డైనమిక్ పరిష్కారాలను చూపించడం అనే అరుదైన లక్షణం ఆవిడ కథలకు మరింత ప్రత్యేకతను , బలాన్నీ సమకూరుస్తాయి" అన్నారు. డా౹౹మాధురి మాట్లాడుతూ "ఇవి ఉబుసుకుపోక రాసిన కథలు కాదు సమకాలీన సమాజంలో మనం చూస్తున్న వింత పోకడలు వాటి వల్ల వచ్చే సమస్యలు వాటి పరిష్కారాలు చర్చించిన కథల సంపుటి. ఇవి ప్రతి ఇంట్లో జరిగే కథలే, ప్రతి మనసు చెప్పుకోకుండా దాచుకున్న కథలే. కొన్ని మధురమైన భావాలను గత జ్ఞాపకాలను గుర్తు చేస్తే మరికొన్ని, మనకు తెలియని కొత్త ప్రపంచాన్ని చూపిస్తాయి" అన్నారు

# బాలికా సాధికారతే లక్ష్యం : పద్మశ్రీ లీలా పూనావాలా



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: బాలికా సాధికారతే తమ లక్ష్యమని లీలా పూనావాలా ఫౌండేషన్ చైర్పర్సన్ పద్మశ్రీ లీలా పూనావాలా తెలిపారు. లీలా పూనావాలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్లోని జీ నారాయణమ్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు స్కాలర్షిప్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మా లక్ష్యం కేవలం స్కాలర్షిప్లు అందజేయడం మాత్రమే కాదన్నారు. మెంటార్షిప్, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాల వృద్ధి ద్వారా సమాజంలో మార్పు తీసుకురావడమ న్నారు. స్వాభిమానం, సామర్థ్యం, నాయకత్వ లక్షణా లతో మహిళా నాయకులను తయారు చేయడం ధ్యేయమని, విద్యా రంగంలో లీలా ఫౌండేషన్ ముప్పై ఏళ్లుగా పని చేస్తుందన్నారు. 2030 నాటికి సుమారు 25,000 మంది బాలికల జీవితాలను, ఆయా కుటుంబాలను సానుకూలంగా ప్రభావితం చేయడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. కాన్సెంట్రిక్స్ మా ప్రధాన భాగస్వాములలో ఒకటన్నారు. పూణే, హైదరాబాద్ లో బాలికల ఇంజనీరింగ్ విద్యకు మద్దతు ఇస్తుందన్నారు. ఇటీవల 30వ లీలా స్కాలర్షిప్ అవార్డు కార్యక్రమాన్ని పుణేలో ఘనంగా నిర్వహించామని పేర్కొన్నారు. ఈ వేడుకకు డాక్టర్ కిరణ్ బేడీ (భారత తొలి మహిళా ఐపీఎస్ అధికారి, పుదుచ్చేరి మాజీ లెఫ్టినెంట్ గవర్నర్) ప్రధాన అతిథిగా హాజరయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా కాన్సెంట్రిక్స్ హైదరాబాద్, వైజాగ్ సర్వీస్ డెలివరీ, ఆపరేషన్స్ హెడ్ హుస్సేన్ సయ్యద్ మాట్లాడుతూ ,ఈ ఫౌండేషన్తో భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనేక మంది బాలికల జీవితాలను మారుస్తున్న ఈ ప్రయాణం ఒక గౌరవంగా భావిస్తున్నామన్నారు. విద్యార్థినులకు స్కాలర్షిప్లు అందజేత హైదరాబాద్ లోని జీ నారాయణమ్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినులకు స్కాలర్షిప్లు అందజేశారు. హైదరాబాద్ పరిధిలోని కళాశాలల్లో అండర్గ్రాడ్యుయేట్, బ్యాచిలర్ ఆఫ్ ఇంజనీరింగ్, డిప్లొమా తర్వాత ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థినులకు స్కాలర్షిప్లు ప్రదానం చేశారు.

# సత్కారం!!



సుస్వర సుగుణ కళాభారతి ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో ఎం వీ పీ రమేష్( వాసవి క్రీడా సాంస్కృతిక మండలి చైర్మన్)ఆత్మీయ సన్మానం త్యాగరాయ గానసభలో జరిగింది.సంస్థ వ్యవస్థాపకులు డా. కే. రవి మన్యు కార్య క్రమాన్ని నిర్వహించారు.రంగనాథ్ అడ్వకేట్ చంద్ర శేఖర్ పద్మావతి అరుణ నిర్వాహకుడు రవిమన్యు సినీసంగీత విభావరి నిర్వహించారు.మల్లెపూల వెంకట రమణ సమాజ సేవకుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రవిమన్యు/రమేష్ లను సత్కరించారు.

**: ముషీరాబాద్౼మేజర్ న్యూస్**

## నిరుద్యోగ యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నిరుద్యోగ యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించి, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేయా లని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం మౌలాలి కమాన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్.బి ట్రేడర్స్ ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడు తూ, యువత వ్యాపార రంగంలో ముందుకు రావడం ఆనం దకరమని దుకాణ నిర్వాహ కులు హబీబుద్దీన్ ను అభినందించారు. వ్యాపారులు నాణ్యతతో కూడిన వస్తువుల ను, సరసమైన ధరలకు విక్రయిస్తే కస్టమర్ల ఆదరణ లభిస్తుందన్నారు. మీ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే, దుకాణం యజమానికి శుభాకాం క్షలు తెలియజేశారు.





ఈ కార్యక్రమంలో దుకాణ యజమానులు మహ్మద్ హబీబ్ బుద్దీన్, అజీముద్దీన్, బీఆర్ఎస్ నాయకులు భాగ్యానంద్ రావు, అమీనుద్దీన్, ఇబ్రహీం, ఆదినారాయణ, గౌలీకర్ దినేష్, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# బోరబండలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

- అభివృద్ధిని చూసి ఓటు వేయండి : ఎంపి మల్లు రవి
- ప్రచారంలో దూసుకుపోతున్న నవీన్ యాదవ్
- ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి, బాబా ఫసియుద్దీన్






బోరబండ, మేజర్‌న్యూస్ : జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చేసి ఓటు వేయాలని ఎంపి మల్లు రవి అన్నారు. సోమవారం బోరబండ డివిజన్ పరిధిలోని సైట్-4, సైట్-5లో నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి, పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్, ఏఐసిసి జాతీయ కో-ఆర్డినేటర్ పి.వి. రవిశేఖర్‌రెడ్డి, మాజీ మేయర్ బాబా ఫసియుద్దీన్‌తో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి మల్లు రవి మాట్లాడుతూ జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో జరుగున్న పనులు చూసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజా పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ప్రజలకు మంచిపనులు చేసిన తరువాతే ఓట్లు అడిగే హక్కు తమకే ఉందని అన్నారు. ప్రజలను మరోసారి మోసం చెయ్యాలని చూస్తున్న బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలని నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తానా, డివిజన్ కాగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, అభిమానులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరం ఏఐ ఇన్నోవేటర్లను తీర్చిదిద్దేందుకు కేఎల్‌హెచ్, గూగుల్ డెవలపర్ గ్రూప్‌ల భాగస్వామ్యం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భవిష్యత్ ఏఐ సాంకేతికతల్లో కొత్తతరం ఆవిష్కర్తలను తీర్చిదిద్దే దిశగా కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్ క్యాంపస్ మరో ముందడుగు వేసింది. గూగుల్ డెవలపర్ గ్రూప్స్ సహకారంతో "గూగుల్ క్లౌడ్‌తో ఏఐ నిర్మాణం" పేరుతో ప్రాక్టికల్ వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించింది. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిడిజి హైదరాబాద్ లీడ్ అర్షద్ దేవాని, క్లౌడ్ ఆర్గనైజర్ శివరామ్ శాస్త్రి జొన్నలగడ్డలు ప్రత్యేక మద్దతు అందించారు. వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులు మోడల్ కాంటెక్స్ట్ ప్రోటోకాల్ రిట్రీవల్ ఆగ్మెంటెడ్ జనరేషన్ ఇంటెలిజెంట్ డేటా కలెక్షన్ వంటి ఆధునిక ఫ్రేమ్‌వర్క్‌లను ఉపయోగించి గూగుల్ జెమినీతో బాహ్య డేటాను ఏకీకృతం చేసే ప్రాక్టికల్ అనుభవం పొందారు. రియల్‌టైమ్ డేటా ఇంటిగ్రేషన్, ఇంటెలిజెంట్ రిట్రీవల్ సిస్టమ్ డెవలప్‌మెంట్, గూగుల్ క్లౌడ్ ఆధారిత స్కేలబుల్ ఏఐ సొల్యూషన్‌లపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇంటరాక్టివ్ మాడ్యూల్స్, ప్రాజెక్ట్ ఆధారిత లెర్నింగ్ ద్వారా విద్యార్థులు ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణమైన కాంటెక్స్ట్-అవేర్ అప్లికేషన్‌లను అభివృద్ధి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ జిడిజి స్పీకర్ జయ్ ఠక్కర్ (టీమ్ లీడ్, ప్రోడక్ట్ మేనేజర్ ఏఐ) కూడా పాల్గొని ఎంసిపి ఇంటిగ్రేషన్ ప్రదర్శన చేశారు. ఆయన ఏఐ డేటా ఇంటరాక్షన్‌ల కోసం సురక్షిత విఎం ఆథెంటికేషన్ మాడ్యూల్ రూపొందించారు. ఏఐ విద్యా మార్పు ప్రభావాన్ని ప్రస్తావిస్తూ కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ఇంజి. కొనేరూ లక్ష్మణ్ హవీష్ అన్నారు "గూగుల్ డెవలపర్ గ్రూప్‌లతో ఈ భాగస్వామ్యం మా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణ, సాంకేతిక ప్రతిభను పెంపొందిస్తుంది. వారు ఆలోచనలను మేధోమయ పరిష్కారాలుగా మార్చే దిశగా పయనిస్తారు" అని పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం భవిష్యత్‌లో దీర్ఘకాలిక సాంకేతిక అభివృద్ధి, మెంటర్‌షిప్ ప్రోగ్రామ్‌లు, గూగుల్ క్లౌడ్ సాధనాల సమగ్ర అన్వయానికి దోహదం చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రిన్సిపల్ డా. ఎ. రామకృష్ణ, హెచ్‌ఓడీ డా. అర్పితా గుప్తా, కన్వీనర్ డా. ఎన్. రామారావు కీలక పాత్ర పోషించారు. ఇలాంటి దూరదృష్టి కార్యక్రమాల ద్వారా కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్ క్యాంపస్ సాంకేతిక విద్యలో ప్రతిభా కేంద్రంగా ఎదుగుతూ, ఆవిష్కరణ, పరిశోధన, ప్రపంచస్థాయి నాయకత్వ అభివృద్ధికి దారితీస్తోంది.

## క్రాంప్టన్‌కి రూ.445 కోట్ల భారీ సోలార్ రూఫ్‌టాప్ ఆర్డర్

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : పునరుత్పాదక ఇంధన రంగంలో మరో ముందడుగు వేసిన క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ రూ.445 కోట్ల విలువైన సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్ట్ ఆర్డర్‌ను సాధించింది. ఆంధ్రప్రదేశ్‌లో 40,000 గృహాల్లో 2 కిలోవాట్ల ఆన్‌గ్రిడ్ సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేయనున్న ఈ ప్రాజెక్ట్ కంపెనీ పోర్ట్‌ఫోలియోలోనే అతిపెద్దదిగా నిలిచింది. 77 మెగావాట్ల సామర్థ్యంతో అమలుకానున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా గృహ వినియోగదారులకు స్థిరమైన, పర్యావరణ హితమైన విద్యుత్ సరఫరా అందించనున్నారు. సోలార్ విభాగంలో అడుగుపెట్టిన రెండు నెలల్లోనే ఇంత పెద్ద ఆర్డర్ పొందడం క్రాంప్టన్ వేగవంతమైన ఎదుగుదలను ప్రతిబింబిస్తుందని సంస్థ పేర్కొంది. దేశంలో సోలార్ రూఫ్‌టాప్ మార్కెట్ విలువ రూ.20,000%-%25,000 కోట్లకు చేరుకోగా, సంవత్సరానికి సుమారు 20 శాతం వృద్ధి చెందుతోందని కంపెనీ తెలిపింది. గృహాల్లో పునరుత్పాదక ఇంధన వినియోగం పెరుగుతున్న తరుణంలో, ఈ ప్రాజెక్ట్ క్రాంప్టన్ స్థిరమైన ఇంధన పరిష్కారాలను విస్తరించడానికి కీలకంగా మారనుంది. ఈ సందర్భంగా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ ప్రోమీత్ ఘోష్ మాట్లాడుతూ "ఈ రూ.445 కోట్ల మైలురాయి ప్రాజెక్ట్ పునరుత్పాదక ఇంధన రంగంలో మా నిబద్ధతను, సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుంది. దేశ వ్యాప్తంగా స్థిరమైన ఇంధన పరిష్కారాలను విస్తరించడంలో ఇది మరో కీలక ఘట్టం" అని అన్నారు. లైటింగ్ బిజినెస్ యూనిట్ హెడ్ షలీన్ నాయక్ మాట్లాడుతూ "40,000 గృహాల్లో నాణ్యమైన, భద్రతతో కూడిన సోలార్ వ్యవస్థలను అమలు చేయడానికి మా బృందం సన్నద్ధమైంది. ఈ ప్రాజెక్ట్ క్రాంప్టన్ ఇంధన సామర్థ్యాన్ని, అమలు నైపుణ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది" అని తెలిపారు. 85 ఏళ్ల వారసత్వం కలిగిన క్రాంప్టన్ గ్రీవ్స్ సంస్థ, స్మార్ట్ మరియు పర్యావరణహిత ఇంధన పరిష్కారాల ద్వారా భారతదేశ పునరుత్పాదక ఇంధన లక్ష్యాలకు తన వంతు సహకారం అందిస్తోంది.

## ధర్మాచరణ ద్వారానే మానవ మనుగడ

### జగద్గురు శ్రీ విధుశేఖర భారతీ స్వామి



నల్లకుంట, మేజర్ న్యూస్: ధర్మాచరణ ద్వారానే మానవ మనుగడ సాధ్యమవుతుందని జగద్గురు శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి పేర్కొన్నారు. శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీ విధుశేఖర భారతి మహాస్వామి ధర్మ విజయ యాత్ర 2025 లో భాగంగా నల్లకుంట లోని శంకరమఠంకు విచ్చేసిన సందర్భంగా శంకరమఠం ప్రాంగణంలో పలు విశేష కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.సోమవారం గురువందనం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామి అనుగ్రహణ భాషణం చేశారు.స్వార్థ చింతన విడనాడి ధర్మ మార్గంలో ప్రయాణం కొనసాగించాలని తెలిపారు.ధర్మం, మోక్షం, పుణ్యం, జ్ఞానం, సంప్రదాయం తదితర అంశాలను స్వామి భక్తజనరంజకంగా వివరించారు.అనంతరం స్వామి శ్రీ చంద్రశేఖర మౌళీశ్వర అభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాసమూర్తి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉదయం పలువురు ప్రముఖులు స్వామి వారిని దర్శించుకున్నారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నల్లకుంట సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## నవీన్ యాదవ్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలి

### ఏఐసిసి కో-ఆర్డినేటర్ డాక్టర్ రవి శేఖర్‌రెడ్డి



బోరబండ, మేజర్‌న్యూస్ : అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు, జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో జరుగున్న పనులు చూసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని ఏఐసిసి జాతీయ కో-ఆర్డినేటర్ పి.వి. రవిశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం యూసుఫ్‌గూడలో జరిగిన సమావేశంలో అరకు మాజీ ఎమ్మెల్యే గంగాధర స్వామి, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేనేష్ కుమార్‌తో కలిసి మాట్లాడుతూ ప్రజా పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ప్రజలకు మంచిపనులు చేసిన తరువాతే ఓట్లు అడిగే హక్కు తమకే ఉందని అన్నారు. ప్రజలను మరోసారి మోసం చెయ్యాలని చూస్తున్న బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలని నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లవకుమార్, సుభాష్ పాల్గొన్నారు.

# చందానగర్ గంగారం చెరువు వద్ద ఘనంగా చట్ పూజలు

## హాజరైన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



చందానగర్,మేజర్ న్యూస్ : ఉత్తర భారతీయ రాష్ట్రాలకు చెందిన ప్రజలు సోమవారం చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం చెరువు వద్ద చట్ పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత పవిత్రంగా కొలిచే గొప్ప పండుగ ఛట్ పూజ అని , బీహార్, జార?ండ్ మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్గఢ్, చండీగఢ్, గుజరాత్, గయ, రాంచీ, ఢిల్లీ, ముంబై తదితర ప్రాంతాల్లో ప్రముఖంగా కార్తీక మాసంలో జరుపుకునే పూజ ఛట్ పూజ అని తెలిపారు. భూమి మీద తమకు మనుగడ కల్పిస్తున్న సూర్యభగవానుడికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ, ఆయురారోగ్య, ఆనందాలను ప్రసాదించమని ప్రార్థిస్తారు. సూర్యుని ఆరాధించడం వల్ల కుష్టు వంటి దీర్ఘకాలిక వ్యాధులు కూడా నయమవుతాయి నమ్ముతారు. పవిత్ర నదిలో పుణ్య స్నానం చేసి నీటిలో వీలైనంత ఎక్కువ సేపు నిలబడి సూర్యభగవానుని ఆరాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ప్రగఢ సత్యనారాయణ,విష్ణు వర్ధన్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,రాజేందర్, లక్ష్మణ్, సురేష్ నాయక్, ప్రభాకర్ రెడ్డి, అనిల్,నగేష్, శ్రీనివాస్, పింటు, రాకేష్ మరియు అజయ్ ,రాజీవ్ సింగ్ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ విజయం సాధించడమే లక్ష్యం

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



కొంపల్లి మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ విజయం సాధించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులందరూ సమాయత్తం కావాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచించారు. సోమవారం జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ సందర్భంగా ఎర్రగడ్డ గోకుల్ థియేటర్ నుండి సుల్తాన్ నగర్, ఫ్రెండ్స్ పాయింట్ హోటల్ వరకు, నేతాజీ నగర్ శంకర్ లాల్ నగర్ ఆటోలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ప్రయాణించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీ గెలిపించుకోవాలని సూచించారు. అనంతరం విజయం కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఎజాజ్ భాయ్, డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ భాయ్, సెక్రెటరీ హరినాథ్, డివిజన్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సౌత్ వెస్ట్ జోన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం

## ఆసుపత్రి ఆర్.ఎం.ఓ. డా. ఏం.ఏ.మోహి సిద్ధికీ, వైద్య సిబ్బంది



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాన్ని పురస్కరించుకుని సోమ వారం మెహిదీపట్నం రింగ్ రోడ్డు లక్ష్మినగర్ చౌరస్తాలోని కింగ్స్ క్లాసిక్ ఫంక్షన్ హాల్‌లో సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం జరిగింది. ఈ శిబిరంలో ఉస్మానియా ఆసుపత్రి సూపరింటె ండెంట్ డా. రాకేష్ సహాయ్ ఆదేశాలమేరకు ఆసుపత్రి ఆర్.ఎం.ఓ. డా. ఎం.ఏ. మోహి సిద్ధిఖీ,డా. బి. విక్రమ్‌కుమార్,డా. జి. శ్రీకాంత్,డా. కుసుమ,డా. చైతన్యశ్రీ, ఎం.ఎస్.డబ్ల్యు. త రపున వేద కుమారి, నర్సింగ్ ఆఫీసర్ జి. పాల్,టెక్నిషియన్లు కె. కృష్ణ, కె. బాల్‌దాస్,జి. మహేందర్,షేఖ్ ఖాజా,సదా నందం,అభినవ్‌లు పాల్గొని రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించడంలో తమవంతు సేవలు అందించారు. సౌత్ ఈస్ట్ జోన్ పరిధిలోని మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్‌లో సౌత్ ఈస్ట్ జోన్ డి.సి.పి. డా. బి. బాలస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో ఉస్మానియా ఆసుపత్రి తరపున డా. బి.ఏ. శిల్పా,డా. కె. మృదులా,డా. శ్వేత,డా. పి. స్మృతిలు, ఎస్.ఎస్.డబ్ల్యు. తరపున జి. ప్రమీలా, నర్సింగ్ ఆఫీసర్ పి. రంగా, టెక్నిషియన్లు కె. లక్ష్మినారా యణ,సయ్యద్ రియాజుద్దీన్,కె. ప్రసాద్, రఘు,తిరుపతిలు పాల్గొని రక్తదాతలనుంచి రక్తాన్ని సేకరించడంలో తమవంతు సేవలు అందించారు. ఈ సందర్భంగా సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్,కుల్సుంపురా డివిజన్ ఏ.సి.పి. మహ్మద్ మునవర్‌లు ప్రత్యేకంగా ఉస్మానియా ఆసుపత్రి ఆర్.ఎం.ఓ. ఏం.ఏ.మోహి సిద్ధిఖీని అభినందించారు.



# రంజింపజేసిన యాగం నాటక ప్రదర్శన





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 27 : ప్రజాస్వామ్యానికి భాష్యం చెబుతూ ప్రతీ రాజకీయ నాయకుడికి ఉండవలసిన ముఖ్యలక్షణం నిస్వార్థంగా ప్రజాసేవకు అంకితమై జీవించడమేనని చెప్పే సందేశాత్మక నాటకమే యాగం అని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి తెలిపారు. డబ్బు సంపాదనలోపడి ప్రజలను మర్చిపోయి యాగాలను, సర్వేలను నమ్ముకుంటే ఆఖరికి పరాజితుడిగా మిగులుతాడని, ప్రజలకు దగ్గరైతేనే నాయకుడుగా భవిష్యత్తు ఉంటుందని ఈ నాటకం స్పష్టం చేసిందన్నారు. రసరంజని హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో కళాంజలి, హైదరాబాద్ వారి సమర్పణలో శ్రీశైలమూర్తి రచన, కొల్లా రాధాకృష్ణ దర్శకత్వంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో యాగం నాటక ప్రదర్శనను అద్భుతంగా ప్రదర్శించారు. ముఖ్య పాత్రల్లో మోహినిగా డా. శ్రీజ సాదినేని, యుగంధర్ శశిధర్ పరశు రాంగా సుబ్బారావు, ప్రాణమిత్రగా అవినాష్, నేకేడారాజుగా తిరుమల, స్వామిగా కొల్లా రాధాకృష్ణలు నటించగా, సురభి నాగరాజు సందర్భానుసారంగా చక్కని సంగీతం సమకూర్చారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

- సోమవారం అన్న దాన కార్యక్రమంలో విశేషంగా హాజరైన భక్తులు
- ముఖ్య అతిధిగా హాజరైన ఎల్బీనగర్ అడిషనల్ డిసిపి కె. కోటేశ్వర్‌రావు
- ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత : ముద్దగౌని సతీష్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ కమిటి చైర్మన్, శివ గురు స్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో శివస్వాములు, అయ్యప్ప స్వాములు, భవానీ స్వాములు, శివ భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎల్బీనగర్ జోన్ అడిషనల్ డిసిపి కె. కోటేశ్వర్‌రావు ముఖ్య అతిధిగా హజరై భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ సమాజ హితం కోరుతు ముద్దగౌని సతీష్‌కుమార్ చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు హర్షణీయమన్నారు. శాంతి సమాజస్థాపన కోసం, శివతత్వాన్ని విశ్వ వ్యాప్తం చేయడానికి తన వంతు కృషి చేస్తున్న శివ గురు స్వామి సతీష్ ఆధ్యాత్మిక సేవలకు ప్రతి ఒక్కరు తోడుగా నిలవాలని సూచించారు.

**శివ తత్వం విశ్వ వ్యాప్తం చేయడమే లక్ష్యం ః సతీష్ గురు స్వామి**

శివతత్వాన్ని పెంచడమే లక్ష్యంగా శ్రీ మల్లికార్జున భక్త సమాజం పని చేస్తుందని శివ గురు స్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. అందులో భాగంగానే ఉచిత మాలాధారణ, నిత్యాన్నదానం, భక్తులకు వసతి సౌకర్యం కొనసాగిస్తున్నామన్నారు. ఆధ్యాత్మిక చింతనతోనే మంచి సమాజ నిర్మాణం సాగుతుందన్న ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, బడుగు బలహీనవర్గాల అభిమాన నాయకుడు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ చూపించిన మార్గంలో వెళ్తూ శివతత్వాన్ని పెంచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని, అతి త్వరలో వేయి మంది శివ స్వాములతో కాలినడకన శ్రీ శైలానికి వెళ్లి స్వామి వారిని దర్శించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు, భక్తులు పాల్గొన్నారు.




సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్‌ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# గీతంలో మాలిక్యులర్ మోడలింగ్‌పై కార్యశాల

**ప్రధాన శిక్షకుడిగా అడ్వెంట్ ఇన్ఫర్మేటిక్స్ సీనియర్ అప్లికేషన్ సైంటిస్ట్ డాక్టర్ షంషైర్ సింగ్ సర్దార్**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాదు లోని పరిశోధనా స్కాలర్లు, బి.ఫార్మసీ చివరి ఏడాది విద్యార్థుల కోసం మాలిక్యులర్ మోడలింగ్, వర్చువల్ స్క్రీనింగ్ అనే అంశంపై రెండు రోజుల ఆచరణాత్మక వర్క్ షాపును ప్రారంభించింది. పూణేలోని అడ్వెంట్ ఇన్ఫర్మేటిక్స్ సీనియర్ అప్లికేషన్ సైంటిస్ట్ డాక్టర్ షంషైర్ సింగ్ సర్దార్ ఈ కార్యశాలకు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. మాలిక్యులర్ మోడలింగ్, ఔషధ పరిశోధన కోసం సమగ్ర వేదిక అయిన మోల్ సాఫ్ట్ ఐసీఎం గురించి ఆయన లోతైన పరిచయాన్ని అందించారు. మోల్ సాఫ్ట్ పరిణామ క్రమం, దాని ప్రపంచ, జాతీయ వినియోగాదారుల వివరాలు, ఐసీఎం ప్రో ఫంక్షనాలిటీలు, పాకెట్ డిసిప్లే (చిన్న ప్రదర్శన), ఐసీఎం-వీఎల్ఎస్, 3డి లిగాండ్ ఎడిటర్ పరిచయం, అధునాత ఏఐ-ఎంఎల్ ఆధారిత సాధానాలు వంటి కీలక అంశాలను ఆయన వివరించారు. స్కోరింగ్ ఫంక్షన్లు, ఆర్టీసీఎన్ఎన్ స్కోర్, ప్రేరిత-ఫిట్ డాకింగ్, ఇతర అత్యాధునిక విధానాలతో సహా ఐసీఎం టెక్నాలజీ గురించి కూడా ఆయన విడమరచి చెప్పారు. త్వరలో నిర్వహించనున్న మోల్ సాఫ్ట్ ఇండియా యూజీఎం 2025లో పాల్గొనమని విద్యార్థులను డాక్టర్ సర్దార్ ఆహ్వానించారు. ఇందులో పోస్టర్ ప్రజేంటేషన్ పోటీ ఉంటుందని, విజేతలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులతో పాటు పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేస్తామని డాక్టర్ సర్దార్ తెలిపారు. ఐసీఎం సాధనాల సాయంతో వారి పరిశోధనలను ప్రదర్శించమని ఆయన పాల్గొనేవారికి ప్రోత్సహించారు. కంప్యూటేషనల్ డ్రగ్ డిస్కవరీలో విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించడం, పరిశ్రమ-ప్రముఖ మాలిక్యులర్ మోడలింగ్ టెక్నాలజీలకు విలువైన సమాచారాన్ని అందించడం లక్ష్యంగా ఈ కార్యశాలను నిర్వహిస్తున్నారు.

# దుబాయ్ ట్రిప్‌తో ఫస్ట్ సిటిజన్ క్లబ్ ఫెస్ట్ విజేతలను షాపర్స్ స్టాప్ సత్కారం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : వినియోగదారుల విశ్వాసానికి కృతజ్ఞతగా, ప్రత్యేకమైన విధంగా సంబరాలను జరుపుకున్న షాపర్స్ స్టాప్. తన ప్రతిష్టాత్మక ఫస్ట్ సిటిజన్ క్లబ్ (ఎఫ్‌సీసీ) ఫెస్ట్‌లో భాగంగా హైదరాబాదు నుండి దీక్షా శక్య దుబాయ్ విహారయాత్ర గెలుచుకున్న అదృష్టవంతురాలిగా ఎంపికైంది. షాపర్స్ స్టాప్, హైదరాబాదు స్టోర్‌లో దీక్షా శక్యకు ఘన సన్మానం నిర్వహించారు. పూల అలంకరణలు, ఎరుపు తివాచీ స్వాగతం, ఫోటో జోన్, కేక్ కట్టింగ్, మరియు చెక్ రివీల్ వంటి కార్యక్రమాలతో ఆ వేడుక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వినియోగదారుల విశ్వాసం పట్ల కృతజ్ఞతను వ్యక్తపరిచే ఈ వేడుక, షాపర్స్ స్టాప్ వినియోగదారులను కేవలం కస్టమర్లుగా కాకుండా కుటుంబ సభ్యులుగా భావించే ధోరణిని ప్రతిబింబించింది. "షాపర్స్ స్టాప్‌లో మా ప్రతీ ప్రయత్నంలో వినియోగదారులకే ప్రాధాన్యత. మా ఫస్ట్ సిటిజన్ క్లబ్ సభ్యులు ఆ ప్రయాణంలో కీలక భాగం. వారి విశ్వాసానికి ధన్యవాదాలు తెలుపడానికి ఎఫ్‌సీసీ ఫెస్ట్ ఒక వేదిక. దుబాయ్ వంటి విలాసవంతమైన యాత్రల ద్వారా షాపింగ్‌ను మించి జీవితకాల అనుభవాలను అందిస్తున్నాము," అని షాపర్స్




స్టాప్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ జితేన్ మహేంద్ర తెలిపారు. భారతదేశవ్యాప్తంగా 500కి పైగా ప్రీమియం బ్రాండ్లతో, వ్యక్తిగత షాపర్ సేవలతో, మరియు ప్రత్యేక లాయల్టీ ప్రయోజనాలతో షాపర్స్ స్టాప్ వినియోగదారులకి విలాసవంతమైన రీటైల్ అనుభవాన్ని అందిస్తోంది. వినియోగదారుల ఆనందాన్ని మరింత పెంచే లక్ష్యంతో, షాపర్స్ స్టాప్ "షాపింగ్‌కు మించి స్మృతులు" సృష్టించే ప్రయత్నాలను కొనసాగిస్తోంది.

# జస్టిస్ గవాయిపై దాడిచేసిన వారిపై సుమోటో కేసు నమోదు చేయాలి

- **జాతీయ మానవ హక్కుల కమిషన్ గవాయిపై దాడిపై ఎందుకు స్పందించలేదు**
- **ధర్మం పేరుతో దాడి భారతదేశంలో దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి**
- **భారతదేశంలో స్థాయిలో ఉన్న దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి**
- **నవంబర్ 1న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో భారీ ర్యాలీ**
- **ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్**

శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27) :
సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ భారత దేశంలో దళిత సామాజిక వర్గానికి చెందిన జస్టిస్ గవాయి మీద దాడి జరిగి 20 రోజులు గడుస్తున్న కేసు నమోదు కాకపోవడం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ శంషాబాద్ లో నిర్వహించిన పత్రిక సమావేశంలో ఖండించారు. జస్టిస్ గవాయి గారిపై దాడి చేసింది ఒక వ్యక్తి అయినా ఆ వ్యక్తి వెనకాల ఉన్న శక్తి ఏంటో బయటకు రావాలని డిమాండ్ చేశారు. స్వతంత్ర భారతదేశంలో దళితులు అంబేట్కర్-బాబు జగ్జీవన్ రాం చొరవతో స్థాయికి ఎదిగినా వారికి రక్షణ లేకుండా పోయిందని అన్నారు. అంబేద్కర్ నుంచి నేటి వరకు దళితులపై అవమానాలు దాడులు జరుగుతూనే ఉన్నాయని ఈ సందర్భంగా అన్నారు. గవాయి పై దాడి జరిగి 20 రోజులు గడుస్తున్నా ఎందుకు కేసులు నమోదు కాలేదు ఎందుకు సమగ్రమైన విచారణకు జరగట్లేదు అని ప్రశ్నించారు జాతీయ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఏం చేస్తుంది తెలంగాణలో రియాజ్ ఎన్కౌంటర్ పై స్పందించిన మానవ హక్కుల కమిషన్ జాతీయ మానవ హక్కుల కమిషన్ జస్టిస్ గవాపే జరిగిన దాడిపై ఎందుకు ఇంతవరకు స్పందించలేదని మందకృష్ణ మాదిగ ప్రశ్నించారు. దాడి చేసిన వ్యక్తులకు భారతదేశంలో రాజ్యాంగ వర్తించదా ఆ ధర్మం ముసుగులో దాడులకు అత్యాచారకు పాల్పడిన వారికి ఈ దేశంలో ఎలాంటి శిక్షలు పడవా... విశ్వాసాల ముసుగులో హత్యలు జరుగుతే ఈ దేశంలో చట్టాలు వర్తించవా అని ప్రశ్నించారు.

దాడి జరిగిన తర్వాత చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అన్ని వ్యవస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు. దేశంలో 52వ చీఫ్ జస్టిస్గా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత జస్టిస్ గవాయి గారు తన సొంత రాష్ట్రమైన మహారాష్ట్ర గడ్డపై అడుగుపెడితే ఆయనకు కనీస ప్రోటోకాల్ కూడా కల్పించలేదని మందకృష్ణ మాదిగ ప్రశ్నించారు. అంటే ఈ దేశంలో దళితులు ఏ స్థాయిలో ఉన్న వారికి గౌరవం ఇవ్వరా అని అన్నారు.

# ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మల్టీ-స్పెషాలిటీ హెల్త్ స్క్రీనింగ్ శిబిరం

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సనత్‌నగర్‌లోని అల్లావుద్దీన్ కోటి రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్‌లో సోమవారం, ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 4:00 గంటల వరకు మల్టీ-స్పెషాలిటీ హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్‌ను నిర్వహించింది. ఈ శిబిరం ప్రధాన ఉద్దేశం ప్రజల్లో నిరోధక ఆరోగ్య సంరక్షణపై అవగాహన పెంచడం మరియు సాధారణ ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించే ప్రాముఖ్యతను తెలపడం. ఈ శిబిరంలో కార్డియాలజీ, గైనకాలజీ, పల్మనాలజీ మరియు జనరల్ మెడిసిన్ విభాగాలకు చెందిన నిపుణ వైద్యులు పాల్గొన్నారు. పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ వైద్య సలహాలు, ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు మందుల పంపిణీ అందించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, కొలను లక్ష్మీ బాల్‌రెడ్డి, సనత్‌నగర్ కార్పొరేటర్ పాల్గొన్నారు. స్థానిక నివాసితుల నుంచి ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. ప్రజలు తమ ప్రాంతంలోనే నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్న ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ ప్రతినిధులు







మాట్లాడుతూ "సమాజ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం మా ప్రధాన లక్ష్యం. ఇలాంటి అవుట్‌రీచ్ ప్రోగ్రామ్‌లు, నిరోధక ఆరోగ్య అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించడంలో మేము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.

# కవిత్వపు పరిమళం 'ఇంద్ర కమలం!!'..




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ఃమామిడిపెల్లి ఇంద్రాణి తొలికవిత్వం -'ఇంద్ర-కమలం'. తన తల్లి రాజేశ్వరి తండ్రి లచ్చన్నకు కవయిత్రి ఈ కవిత్వాన్ని అంకితమిచ్చారు .!40కవితలు 123పేజీల్లో విస్తరించాయి.'ఈ సమాజంలో నువ్వు వేసిన అక్షర విత్తనం,పుస్తకాల తోటగా మారి ఎన్ని పండ్లను ఇస్తుందో'అంటూ కమల టీచర్ వ్యక్తిత్వాన్ని కీర్తించారు కవయిత్రి(పేజీ64). ఇప్పుడు ఆమె శరీరాన్ని అతడు ,తాక లేడని గర్వంతో , గౌరవంగా శాశ్విత నిద్రను ఆస్వాదిస్తుంది. ఇక ఆమె ఆత్మ అనంంగా అనంత నిశ్శబ్దంలోకి విహరిస్తూ అనంతలోకాలకు ఎగిరిపోయింది!(పేజీ86)-అంటూ కవయిత్రి ఎంతో ఆర్ద్రంగా రాసారు 'మారిటల్ రేప్'కవిత. తెలిసీతెలియని వయస్సులో వివాహాల వల్ల యువతుల బాధలనుఈ కవితలో ఆమె రాసారు. పనికిపోయి వచ్చి ఎన్ని నొప్పులున్నా మాకు నవ్వుకుంటూ కనపడే మా అమ్మ మొఖం శ్రమైక జీవన సౌందర్యానికి నిలువెత్తు రూపం(పేజీ106)-అమ్మ అలుపెరుగకుండా చేసే శ్రమను కవయిత్రి అక్షరీకరించారు. ఆ పసి హృదయం అప్పుడే పేద పెద్దరికపు బాధ్యత బండమోస్తూ హమాలి పనిచేస్తుంది(పేజీ123)-ఈ కవితలో కవయిత్రి చైల్డ్ లేబర్ కష్టాలను వివరించిన తీరు మనసును మూగను చేస్తుంది. కరోనా కాలంలో బాలల చదువు బంజరుభూమిలో వ్యవసాయంలో ఉందని వాపోయింది కవయిత్రి. జెడల్లో పెట్టిన చామంతి బంతి మల్లెలు తమ వాసనను బడిమొత్తం పంచేవంటూ జెండావందనం రోజు సందడిని నిత్యయవ్వన జ్ఞాపకం అంటుంది కవయిత్రి. మూడు గుంటల భూమిని అప్పులకోసం అమ్మేస్తానంటే ఎలా? పెద్దిళ్ళు లేదప్పుడు ఉట్టి గుడిసెనే మట్టివెట్టిగోడలు!ఐనా బాల్యమంతా అపురూపంగా చూసుకున్న ఈ ఇల్లు అమ్మతే ఎలా? భూమి లక్షల్లల్ల వెలగట్టినం..'మరి ఈ జ్ఞాపకాల్ని ఎంత వెలగట్టి అమాల్నో ఏమో'..అని కవయిత్రి వేసిన ప్రశ్న గుండెకు సూటిగా తాకి మనల్ని విలవిలలాడేట్లు చేస్తుంది. ఎరుకల సంస్కృతిని,సాహిత్యాన్ని గిరిజనుల గోసను గోడును ప్రపంచానికి ఎరుక చెప్పాలనే ఆశయంతోనే ఎరుకల భాషకు లిపిని అన్వేషించే క్రమంలో కవయిత్రి భావోద్వేగం అక్షరరూపమిచ్చింది! కవయిత్రి తన జీవితంలో పెనవేసుకున్న అనుభవాలను, మిత్రుల అనుభవాలను కవయిత్రి మరోసారి ఆవాహన చేసుకుని తాజాగా అక్షరీకరించిన తీరు మనల్ని మంత్రముగ్ధుల్ని చేసి కవిత్వాన్ని చదివించేలా చేస్తుంది. కవయిత్రి మామిడిపెల్లి ఇంద్రాణి(జగిత్యాల) తొలిప్రయిత్నం..మంచి కవిత్వం' ఇంద్ర-కమలం'

# ఈ నెల 31 నుండి జూబ్లీహిల్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరగనున్న ఉప ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చేయనున్నారు.
దీనికి సంబంధించిన షెడ్యూల్ ప్రకారయ

**అక్టోబర్ 31, 2025:** వెంకట్రావు నగర్ - సాయంత్రం 7 గంటలకు
సోమజిగూడ - సాయంత్రం 8 గంటలకు



నవంబర్ 1, 2025:
బోరబండ %-% సాయంత్రం 7 గంటలకు ఎర్రగడ్డ - సాయంత్రం 8 గంటలకు

**నవంబర్ 4, 2025:**
షేక్‌పేట్-1 - సాయంత్రం 7 గంటలకు
రహ్మత్ నగర్ -సాయంత్రం 8 గంటలకు

నవంబర్ 5, 2025:
షేక్‌పేట్-2 - సాయంత్రం 7 గంటలకు
యూసుఫ్‌గూడ - సాయంత్రం 8 గంటలకు

**నవంబర్ 8, 2025:**
6 డివిజన్లలో మోటార్ సైకిల్ ర్యాలీ - ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 వరకు నవంబర్ 9, 2025: షేక్‌పేట్‌లో మోటార్ సైకిల్ ర్యాలీ %-% ఉదయం 10 గంటలకు ప్రారంభం ఈ ప్రచార కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభ్యర్థి నవీన్ యాదవ్ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించనున్నారు.

# సంగీత, నృత్య పోటీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఆహ్వానం

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 27 : కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అఖిల భారత సివిల్ సర్వీసెస్ సంగీత, నృత్య పోటీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. ఏనుగు నరసింహారెడ్డి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. 2025-26 సంవత్సరానికిగాను రాష్ట్ర ప్రభుత్వం తరపున డా. బిఆర్ అంబేద్కర్ తెలంగాణ నచివాలయం ఆధ్వర్యంలో సంగీతం, నృత్య రంగాలలో జరిగే పోటీలలో నైపుణ్యం ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల నుండి దరఖాస్తులను వాట్సప్ ద్వారా కోరుతున్నామని తెలిపారు. పోటీలకు దరఖాస్తు చేసుకున్న వారికి నవంబరు 6, 7 తేదీలలో రవీంద్రభారతిలో పోటీలు నిర్వహించి ఎంపిక చేయబడతాయని పేర్కొన్నారు. హిందూస్తానీ గాత్ర సంగీతం: కర్ణాటక గాత్ర సంగీతంబీ పాశ్చాత్య గాత్ర సంగీతంబీ జానపద గీతాలు సోలో, జానపద గీతాలు -బృందగానం వివిధ వాయిద్య సంగీతంబీ వివిధరీతుల్లో నృత్యం , జానపద బృంద నృత్యం, లఘునాటిక. వివిధ విభాగాలలో పాల్గొనే పోటీదారులు ఆయా దరఖాస్తులను విభాగాల వారీగా క్రింద సూచించిన వారికి వాట్సప్ ద్వారా అక్టోబరు 29 నుండి నవంబరు 1వ తేదీలోగా పంపించాలని కోరారు. సంగీతం : ఎన్.సుధీర్ కుమార్ 9849641839, నృత్యం : నీరజాక్షి, 9704466499, వాయిద్యాలు : అయేషా 9948611766, లఘునాటికలు : బి శ్రీశైలం : 9959667703 ఎంపిక తుది నిర్ణయం న్యాయ నిర్ణేతలదేనని తెలిపారు.

## టెన్నిస్ వాలీబాల్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీ వేంకటేశ్వర వేదాంతవర్ధినీ సంస్కృత కళాశాల విద్యార్థులు, ఉమ్మడి షామీర్ పేటకు చెందిన క్రీడాకారులు శనివారం హైకోర్టు కాలనీ కమ్యూనిటీ గ్రౌండ్లో నిర్వహించిన టెన్నిస్ వాలీబాల్ సీనియర్ విభాగంలో రాష్ట్రస్థాయి ఎంపికలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఎస్ శివకృష్ణ, ఈ. భీమ్ శంకర్ టెన్నిస్ వాలీబాల్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారిని ప్రధానాచార్యులు డాక్టర్ బానోతు సురేందర్ అలాగే కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, పిఇటి తదితరులు అభినందించారు.

# సైకిల్ ర్యాలీ




హయత్ నగర్, మేజర్ న్యూస్: పోలీస్ సంస్మరణ దినోత్సవం సందర్భంగా హయత్ నగర్ సిఐ నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో సిబ్బంది, ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. సోమవారం నిర్వహించిన మీ ర్యాలీ హయత్ నగర్ గాంధీ విగ్రహం నుంచి ప్రధాన రహదారి గుండా పాత హయత్ నగర్ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాల వరకు నిర్వహించారు

## అఖిల భారత విశ్వకర్మ మహాసభ ప్రతినిధుల నియామకం

### నియామక పత్రాలు అందజేసిన జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం మహాసభ ప్రతినిధులను నియమిస్తు నియామక పత్రాలు అందజేశారు. విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ముఖ్య సలహాదారులుగా కొంపోజు నర హరిచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా సుంకోజు బిక్షంచారిని నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కోశాధికారి అవాంఛ మురళి, ప్రచార కార్యదర్శి కొల్లోజు సురేష్‌చారిలు పాల్గొన్నారు.

## చింతల్‌కుంటలో ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై ఆర్టీఏ దాడులు

### పది బస్సులపై కేసులు నమోదు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రైవేట్ ట్రావెల్ బస్సులపై ఆర్టీఏ అధికారులు మూడు రోజులుగా దాడులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం ఉదయం ఆకస్మిక దాడులు నిర్వహించి నిబంధనలకు విరుద్దంగా నడుస్తున్న తొమ్మిది బస్సులపై అధికారులు కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో బాగంగా ఎటువంటి అనుమతి లేకుండా స్లీపర్ సీట్స్ ఏర్పాటుచేసి నడుపుతున్న కేవీఆర్ ట్రావెల్స్ కు చెందిన ఒక బస్సును అధికారులు సీజ్‌చేశారు.

# ఏంఎన్ డబ్ల్యూఏ కాలనీలోని సమస్యలను పరిష్కరిస్తాం

## డీసీ ప్రశాంతి




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఏం ఎన్ డబ్ల్యూఏ కాలనీ ప్రెసిడెంట్ జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ సమస్యలను ప్రజావాణి కార్యక్రమంలో డీసీ ని కలిసి వివరించారు.ఈ సందర్భంగా కాలనీలోని రాక్ గార్డెన్ ను అధికారులు త్వరలో సందర్శిస్తారని ,అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభిస్తామని డీసీ తెలిపారు. పార్కులలో ఫెన్సింగ్, వాకింగ్ ట్రాక్‌లు, నేమ్ బోర్డులు అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్లేగ్రౌండ్ ఏరియా లో కొంత భాగాన్ని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌గా మారుస్తామని తెలిపారు.కాలనీ %శ్రీ%: లేఅవుట్ లోపల, 100 అడుగుల రోడ్డు వెంట అక్రమ నిర్మాణాలపై డ్రైవ్ నిర్వహిస్తామని అన్నారు. ఓపెన్ డ్రెయిన్లు, నాలా వర్క్స్ ను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు.తెల్లాపూర్ ఎస్ బి ఐ బ్యాంకు వెనుక రోడ్డులో అధికారులు సందర్శిస్తారని డీసీ తెలిపారు. పెండింగ్ లో ఉన్న రోడ్లు మంజూరు చేసి నూతనంగా రోడ్లను కూడా త్వరలో వేస్తామని డీసీ కాలనీ వాసులకు తెలిపారు.

## స్వచ్ఛ్ క్లీనింగ్ నూతన కార్యాలయంను ప్రారంభించిన శంభీపూర్ క్రిష్ణ



జీడిమెట్ల మేజర్ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సూరారం వినాయక్ నగర్ కాలనీలో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛ్ క్లీనింగ్ నూతన కార్యాలయాన్ని స్థానిక మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డితో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని వారి నుండి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు రాజు, శ్రీధర్, మహేష్, బన్నీ, పవన్, నాగ రాజు, సతీష్, బాలకృష్ణ, నిర్వాహకులు హరీశ్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్‌లో ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

చందానగర్,మేజర్ న్యూస్ : ఆర్థిక ఇబ్బందులు,మానసిక వేదనకు గురై ఓవ్యక్తి ఆత్మహత్యకు చేసుకున్న ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.మృతిని కుమారుడు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కసి రెడ్డి పురుషోత్తం రెడ్డి మూడు నెలల క్రితం చందానగర్ హుడా కాలనీ కి వచ్చారు.కసి రెడ్డి పురుషోత్తం రెడ్డి సుమారు ఏడు సంవత్సరాల క్రితం, కేరళ రాష్ట్రానికి చెందిన జై కుమార్ సంతమ్మ రాజన్ బాబు వద్ద (కేరళ రాష్ట్ర నివాసి, ఫోన్ నెం. 9052567199) వద్ద డ్రైవర్‌గా పనిచేశారు.ఆ సమయంలో ఆయన జై కుమార్ సంతమ్మ రాజన్ బాబు కు రూ.13 లక్షలు అప్పుగా ఇచ్చారు. అయితే, ఆ డబ్బును ఇప్పటివరకు తిరిగి ఇవ్వలేదని తెలిపారు.తన తండ్రి పలుమార్లు డబ్బు ఇవ్వమని అడిగినా, ఫలితం లేకుండా పోయింది. కసి రెడ్డి పురుషోత్తం రెడ్డి ఆ డబ్బులు ఇతరుల నుండి అప్పుగా తీసుకుని జై కుమార్ శాంతమ్మ రాజన్ బాబుకు ఇచ్చాడని తెలిపారు. కాగా సుమారు మూడు నెలల క్రితం, తన తండ్రి జై కుమార్ సంతమ్మ రాజన్ బాబు వద్ద ఉద్యోగాన్ని వదిలి, హూడా కాలనీ, హైదరాబాద్ లోకి వచ్చి, డ్రైవింగ్ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నారని అనంతరం తన కుటుంబాన్ని హైదరాబాద్‌కు తరలించేందుకు ప్రయత్నంలో ఉన్నారని పోలీసులు తెలిపారు.ఆర్థిక ఇబ్బందులు, మానసిక వేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని దీనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పురుషోత్తం రెడ్డి కుమారుడు పోలీసులను కోరారు.ఈ మేరకు చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## నల్లగండ్ల,హఫీజ్ పెట్‌లో ఘనంగా చట్ పూజలు

### పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఉత్తర భారతీయుల పండుగైన ఛట్ పూజా వేడుకలు అట్టహాసంగా జరిగాయి. జైన్ సేవా సంఘం ఆధ్వర్యంలో హఫీజ్ పేట్ విలేజ్,గంగారం, నలగండ్ల లో నిర్వహించిన ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. సూర్యభగవానున్ని భక్తితో కొలిచారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి మీద తమకు మనుగడ కల్పిస్తున్న సూర్యభగవానుడికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ, ఆయురారోగ్య, ఆనందాలను ప్రసాదించమని ప్రార్థిస్తారు. సూర్యుని ఆరాధించడం వల్ల కుష్టు వంటి దీర్ఘకాలిక వ్యాధులు కూడా నయమవుతాయి నమ్ముతారు.పవిత్ర నదిలో పుణ్య స్నానం చేసి నీటిలో వీలైనంత ఎక్కువ సేపు నిలబడి సూర్యభగవానుని ఆరాధిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో మహేష్ యాదవ్ ,రాధాకృష్ణ యాదవ్ శ్రీనివాస్,దేవాల్ యాధావ్,నందగోపాల్ యాదవ్ పవన్ ,రాజేష్ ,సత్యనారాయణ రాజు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు